# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 6, సంచిక 5 | ఏప్రిల్, 2026 | పుటలు 36


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2-5 | సమాజ వార్తవాహిని |
| 6-9 | కీర్తి కిరీటాలు |
| 10 | సంపాదకీయం |
| 10 | ముఖాముఖీ |
| 11-13 | బహిరంగ వేదిక |
| 14-16 | ఆలంబన క్షేత్రం |
| 17-21 | ఆంధ్ర ప్రదేశ్ |
| 21 | తెలంగాణ |
| 22-23 | మహారాష్ట్ర |
| 23 | ఛత్తీస్గఢ్ |
| 24 | కలం స్నేహితులు |
| 25 | వివాహ వేదిక |
| 26 | ప్రతిభాస్థలి |
| 27 | వ్యవస్థాపక సీమ |
| 28 | భువన కరణం |
| 28 | ఆరోగ్యమస్తు |
| 28 | మన యూట్యూబర్లు |
| 29-30 | ఐక్యవేదిక విశేషాలు |
| 31-36 | కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. |


## శిష్టకరణ జాతి –కర్తవ్య దీపం

మేము శబ్దానికి కాదు,
సారానికి పుట్టినవాళ్లం.
పుట్టుక కాదు మా పరిచయం, బాధ్యతే మా చిరునామా...

కాలం కఠినంగా ప్రశ్నించినప్పుడు,
మేము వాదించలేదు—
చర్యలతో సమాధానం చెప్పాం.

ఎన్నో సంఘాలు ఉద్భవించి జాతి శ్రేయస్సు కొరకు మహనీయుల కృషి ఎంతో!! కొత్తతరం వచ్చిన వేళ, సంఘాలు గందరగోళంలో ఆశ కరువైన క్షణంలో, కీ శే ఏవి జగన్నాదరావు పట్నాయక్ గారి ఆలోచనలకు ధైర్యం జోడించి సంఘాలు నడవడిక తీరులో దిశ చూపించారు.
సంఘాలు అంటే శబ్దంకాదు,
దూరదృష్టి అని నిరూపించారు...

జాతి స్వేచ్ఛకు ఎందరో మహానుభావులు
చూపించిన త్యాగం, ధైర్యంతో పాటు అంత: కరణ శుద్ధితో బేధాభిప్రాయాలు వచ్చినప్పుడు, ఒకరిపై ఒకరు బురదలు వేసుకున్న కూడా.. జాతి శ్రేయస్సుకోసం తల వంచలేదు...అందరు నిలబడ్డారు అదే జాతి ముందుకు నడవడంలో అర్థమైంది...

జాతిని వెనుక బడ్డ
తరగతిలో చేర్పించుటకు 30 ఏళ్ళకృషి ఫలితంగా
కీ శే లు,... ప్రత్యేక్ష సాక్షుల పేర్లు ప్రతిసారి
నిశ్శబ్దంగ శ్వాసిస్తుంది.

జాతి సమాజం అంధకారంలో నడిచినప్పుడు,ఎందరో
ఉపాధ్యాయులు అక్షరాల వెలుగునిచ్చారు.

అక్షరాలు వెలిగిన రోజే,శిష్టకరణ జాతి ఎదగడం మొదలైంది.

భాష- బందీ అయి ఉన్న వేళ,
ఎందరో సాహిత్య కారులు
తెలుగును ప్రజల మధ్య నిలబెట్టారు.
పద్యం మాట్లాడింది,
సాహిత్యం జీవించింది.

కులంలో పేదవర్గాలు అలమటించినప్పుడు,
పేరు కోసం కాదు— వారి అండకోసం పనిచేసినవాళ్లు
మహనీయులు ఎందరో!! నిశ్శబ్ద సేవలోనే
లక్షల జీవితాలు వెలిగాయి.

మేము సింహాసనాలు ఆశించలేదు,
మేము శిఖరాల కోసం అరవలేదు.
అవసరం ఉన్నచోటే నిలిచాం.

గతంలో పాలన కావాలంటే—బాధ్యత తీసుకున్నాం.
భాష కావాలంటే— ఆత్మ పోశాం. స్వేచ్ఛ కావాలంటే—
ధైర్యంగా నిలబడ్డాం.
మానవత్వం కావాలంటే—నిశ్శబ్దంగా సేవ చేశాం.

మాకు ఆర్భాటం అవసరం లేదు. చరిత్రే మా సాక్ష్యం.

ఇతరులు వారసత్వాన్ని లెక్కిస్తారు.మేము కర్తవ్యాన్ని కొనసాగిస్తాం.

ఇదే శిష్టకరణ జాతితత్వం. ఇదే మా వారసత్వం....

*- బలివాడ హరిబాబు*


## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## రాజకీయ రంగం లో శిష్టకరణములు

1) తేది 25.02.2026 న, ఎచ్చెర్ల నియోజకవర్గం, అల్లినగరం పంచాయతీకి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఉరిటి భార్గవ్ ప్రసాద్ పట్నాయక కుమారుడి వివాహానికి హాజరు అయిన నూతన వధూవరులు వంశీకృష్ణ & సుస్మిత లను విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు ఆశీర్వదించారు.



2) కేంద్ర మంత్రివర్యులు శ్రీ రామ్మోహన్ నాయుడు ని శ్రీ అక్కుమహంతి రాజా మర్యాదపూర్వకంగా కలిసినారు. శ్రీ అక్కుమహంతి రాజా ను శాలువా వేసి ఆహ్వానం పలికారు.



3) మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జ్ లకు ట్రైనింగ్ క్లాసులు నిర్వహించడం జరిగింది. క్లస్టర్ ఇంచార్జ్ ల విధివిధానాల గురించి మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమా గారితో కలిసి వివరిస్తున్న తెలుగుదేశం పార్టీ శిష్టకరణం రాష్ట్ర కన్వీనర్ శ్రీ అక్కుమహంతి రాజా.





4) BJP నాయకులతో శ్రీమతి కూరాడ పావని.

5) శ్రీ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ను కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించిన, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, వెల్లంకి, ఆనందపురం మండలం భీమిలి నియోజకవర్గం, విశాఖ జిల్లా.



6) మా వార్డులోని 60 ఏళ్లు పైబడిన వారి సమూహానికి వృద్ధాప్య పింఛన్ల అభ్యర్థన గురించి శ్రీ నారా లోకేష్ ను కలిశాను. - తిలక్





7) వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (PAC) సభ్యునిగా నియమితులైన మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ని, వారితో పాటు గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలియచేసిన విశాఖ జిల్లా శిష్టకరణ విభాగం అధ్యక్షులు మానాపురం శ్రీనివాస్ పట్నాయక్.

8) జివిఎంసి శిక్షణ కార్యక్రమంలో 71వ వార్డు క్లస్టర్ ఇంచార్జి శ్రీ ప్రతాపరావు శ్రీనివాసరావు.



9) భారతీయ జనతా పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవం ఏప్రియల్ 6న జరుపుకుంటున్న సందర్భంగా భారతీయ జనతా విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మన ఊరు-మన జెండా కార్యక్రమం లో భాగంగా విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గంలో ఆనందపురం మండలంలో వెల్లంకి, ఆనందపురం, వేములవలస, బి.పి. కళ్ళల ప్రాంతంలో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ పర్యటించి ఎక్కడ ఎక్కడ గ్రామ పంచాయతీలో జెండా దిమ్మలు ఏర్పాటు చేసి అన్ని గ్రామ పంచాయతీలలో బిజేపి మండల అధ్యక్షులు, మండల కమిటీ, బూత్ కమిటీ సభ్యులు, వారి వారి గ్రామ పంచాయతీల్లో ఏప్రిల్ 6 భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని సూచించారు.



10) మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గాని కలిసి శిష్టకరణ కుటుంబాల సాధక బాధలను వివరించి అలాగే వీలైనంత తొందరలో శిష్టకరణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి యువతకు రుణాలు ఇప్పించవలసినదిగా అలాగే మహిళలకు రుణాలు ఇప్పించవలసినదిగా కోరిన గాజువాక 71 వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ శ్రీ ప్రతాపరావు శ్రీనివాసరావు మంత్రివర్యులను కలిసి వినతి పత్రం అందించారు.



# సమాజ వార్తవాహిని

## ఉగాది, రామ నవమి వేడుక ల్లో శిష్టకరణములు




1) ఉగాది పండుగ సందర్భంగా జరిగిన పరాభవ నామ సంవత్సర (2026) నూతన పంచాంగ ఆవిష్కరణ శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ (SWA), చందానగర్, హైదరాబాద్ కార్యాలయంలో పరిసర ప్రాంత శిష్టకరణం బంధువుల సమక్షంలో అంగరంగ వైభవంగా ప్రముఖ జ్యోతిష్య పండితులు డాక్టర్ మురళీధర్ పట్నాయక్ గారి పంచాంగ శ్రవణంతో ఘనంగా అందరి ఆదరణతో జరిగినందుకు సంతోషిస్తూ ఈ పంచాంగ ఆవిష్కరణకు వచ్చిన అందరికీ పేరుపేరునా SWA తరుపున ధన్యవాదాలు తెలియచేసిన శ్రీమతి రమా కృష్ణారావు అధ్యక్షులు, శ్రీ బర్రి విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి.



2) 19-3-2026 నాడు విజయనగరం పట్టణం లోని బృందావన్ అపార్ట్మెంట్ మీటింగ్ హాల్ లో విజయనగరం జిల్లా శిష్ట కరణం సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన పరాభవ నామ ఉగాది పురస్కార సభ ఆద్యంతమూ ఆసక్తికరంగా సాగింది. ఈ సభలో శిష్టకరణాలలో వివిధ రంగాలలో నిష్ణాతులైన 25 మంది ప్రముఖులకు ఉగాది పురస్కారాలందజేసి ఘనం గా సత్కరించడం జరిగింది. విజయనగరం జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ MP గౌరీశ్వర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ రేగ సురేష్ మరియు కోశాధికారి శ్రీ వాండ్రంగి వెంకటేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం లో సత్కారం అందుకున్న వారిలో ఆంధ్ర ప్రదేశ్ శిష్ట కరణం సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు, శ్రీకాకుళం జిల్లా శిష్ట కరణం సంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు, ప్రముఖులు శ్రీ మురహరిరావు సింహగిరి పట్నాయక్ ఉన్నారు.ఈ సభలో ప్రసంగిస్తూ శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు శిష్ట కరణాలు ఎక్కువ జనాభా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం, అనకాపల్లి, పాడేరు జిల్లాల లో ఉన్నారని, వీరిలో అధికశాతం పేద వారని వీరి అభివృద్ధికి తోడ్పాటు అందించడానికి స్థానికులే నాయకత్వం వహించాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, అలాగే వీలు చేసుకుని స్థానిక ప్రజా ప్రతినిధులను కలసి మన సమస్యలు తెలిపి వారి సహాయం తీసుకోవాలని కోరారు. ఈ జిల్లాల శిష్ట కరణ నాయకులు ఐకమత్యం తో ఉండి OBC సాధన దిశగా పాటుపడాలని కోరారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ సుధాకర్ పట్నాయక్ సన్మాన గ్రహీతల పరిచయాలు చదివి వినిపించారు. శ్రీ నాగభూషణరావు AISKA వారి శతాబ్ది వార్షికోత్సవం గురించి సావెనీర్ గురించి తెలిపి సభ్యులు ఇతోధికంగా విరాళాలు ఇవ్వవలసినదిగా కోరారు. ఇది AISKA అధ్యక్షులవారి విన్నపం అని తెలియజేశారు.

ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని జయప్రదంగా, ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన విజయనగరం జిల్లా సంఘం టీం కు ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తూ, OBC సాధన గురించి ఛలో ఢిల్లీ పర్యటన చేపట్టాలని కోరారు.

ఐస్కా గౌరవాన్ని ఇనుమడించే విధంగా ఆ 25 మందికి సత్కార కార్యక్రమాల మొత్తం ఖర్చును నేనే భరించానన్న విషయాన్ని తెలుపుటకు ఆనందిస్తూ, ఐస్కా పురోభివృద్ధికి పాటుపడవలసిందిగా, మ్యాగజైన్ కు సహాయపడవల్సిందిగా జాతీయ స్థాయి అధ్యక్షుని సందేశంగా అందరికీ వినిపించడమైనది అని శ్రీ బెహరా నాగభూషణ రావు, గజపతినగరం తెలిపారు.



3) అమ్మా - నాన్న (కీ.శే. పెదపెంకి వెంకట సూర్యనారాయణ – కృష్ణవేణి జ్ఞాపకార్థం ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఈరోజు ప్రభుత్వ హాస్పిటల్ లో శ్రీ సత్యసాయి నిత్యాన్నదానం సమితి ద్వారా పేదలకు అన్నదానంకు విరాళం అందించడం జరిగింది. మన కుటుంబ సభ్యుల తరుపున ఆకలి గా ఉన్న పేదలకు భోజనం వడ్డించే అవకాశం లభించడం ఒక అదృష్టం గా భావిస్తున్నాను.

.... పెదపెంకి శ్రీరామ్, కాంతి దంపతులు. 19-03-2026.



4) శ్రీ పరాభవ నామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి ఉగాది నూతన సంవత్సరాది అనగా మార్చి 19, 2026 సాయంత్రం గం.6.00 లకు విశాఖపట్నం ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి

సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గొడబ గౌరీ ప్రభాకర్ దాస్ సారధ్యంలో ప్రధాన కార్యదర్శి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉక్కు కార్మిక నాయకులు శ్రీ మంత్రి రాజశేఖర్ మరియు జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ అల్లెన రమేష్ కుమార్ ప్రత్యేక అతిధిగా ఎన్ఎస్ టీఎల్ విశ్రాంత డైరెక్టర్ శ్రీ పివిఎస్ గణేష్ కుమార్ హాజరయ్యారు. కోశాధికారి చౌదరి రమేష్ అతిధులను ఆహ్వానించగా సీనియర్ నాయకులు ఎస్వీవి ప్రసాదరావు గారు కండువాలతో సత్కరించారు

పండితులు వరహాల శర్మ గారు పంచాగ శ్రవణం గావించగా వారిని ప్రముఖ కవి శేఖరమంత్రి ప్రభాకర్ రావు గారితో సత్కరించారు.

ముఖ్య అతిధి శ్రీ మంత్రి రాజశేఖర్ నూతన పంచాంగం ఆవిష్కరించి మొదటి ప్రతులను మరో ముఖ్య అతిధి శ్రీ అల్లెన రమేష్ కుమార్ ప్రత్యేక అతిధి శ్రీ గణేష్ కుమార్ కు అందజేయగా కార్యక్రమంలో సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ కార్యవర్గ సభ్యులంతా పాల్గొన్నారు.

సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ క్రమశిక్షణతో చేస్తున్న కార్యక్రమాలను అతిథులు ఆహూతులు కొనియాడారు. కన్వీనర్ శ్రీ సాలూరు మోహన్ రావు వందన సమర్పణతో కార్యక్రమం ముగించారు



5) సత్యసాయి మందిరం విశాఖపట్నం వారి నిర్వహణలో జరిగిన పరాభవ ఉగాది కవి సమ్మేళనం లో శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ సుసత్కరిస్తున్న సత్యసాయి మందిరం నిర్వాహకులు 19-3-26

# సమాజ వార్తవాహిని

## ఉగాది, రామ నవమి వేడుకల్లో శిష్టకరణములు

6) శ్రీ బెహరా నాగభూషణరావు, గజపతినగరం ఉత్తమ సాహితీ వేత్తగా గుర్తించి సన్మానిస్తున్న చైతన్య భారతి గజపతినగరం వారు పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా






7) తిరుమలరావుకు ఉగాది సాహితీ సింహా బిరుదాంకిత పురస్కారం. పాలఖండ్యాం ఎంపియుపి పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పనిచేస్తున్న కుదమ తిరుమలరావుకు, వలాన కాశీబుగ్గ జనజాగృతి సభ్యులు ఉగాది సందర్భంగా సాహితీ సింహా బిరుదాంకిత పురస్కారంతో సన్మానించారు. కాశీబుగ్గ గురుకుల విద్యాలయంలో ఈ కార్యక్రమంనిర్వహించగా తిరుమలరావు పాల్గొని స్వియగీతాన్ని ఆలపించి సభను రంజింపజేసారు. ఉత్తరాంధ్ర స్థాయి ఉగాది కవి సమ్మేళనంలో ఆయన ఆలపించిన నూతన సంవత్సరాది మేలుకొల్పు ఉగాది గీతం సభాసదుల ప్రశంసలు అందుకుంది.



9) శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పురస్కరించుకుని మచిలీపట్నంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఉగాది వేడుకలు ఘనంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ*నారాయణరావు జిల్లా కలెక్టర్ శ్రీ.బాలాజీ* శిష్ట కరణం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్కుమహంతి*రాజా

10) ఉగాది కవి సమ్మేళనంలో సామాజిక సందేశంతో స్కిట్ ప్రదర్శన

- అవినీతిపై గట్టి సందేశం ఇచ్చిన 'ప్రతిస్పందన' నాటిక


- కళాకారుల బృందానికి కవులు, ప్రముఖులు అభినందనలు



తెలుగు రచయితల వేదిక ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాహితీచైతన్య కిరణాలు, బాల కథానిలయం అధ్యక్షుడు, శ్రీశ్రీ కళావేదిక శ్రీకాకుళం జిల్లాకన్వీనర్ భోగెల ఉమామహేశ్వరరావు (ఉమాకవి) దర్శకత్వంలో 'ప్రతిస్పందన' అనే సామాజిక సందేశంతో కూడిన స్కిట్ను ప్రదర్శించారు. ఈ స్కిట్లో ముఖ్యమంత్రిగాఉమామహేశ్వరరావు నటించగా, గురువుగాఐ.ఎన్.డి ప్రసాద్, సూపరింటెండెం ట్గా ఇద్దిపావయ్య, విద్యార్థులుగా తాళ్లూరి విజయలక్ష్మణ్, బాలాజీ రవికిరణ్, మణిపాత్రుని తిరుమల, జగన్నాథం మాస్టారు తదితరులుపాల్గొన్నారు

ఎచ్చెర్ల అంబేద్కర్యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీమతికె. రజిని చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

8) శ్రీకాకుళం జిల్లాలోని బ్రాహ్మణతర్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ అమ్మ కాటమేశ్వరి అమ్మ వారి 44వ వార్షికోత్సవ వేడుకలు 19-3-2026 నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన శిష్టకరణం ప్రముఖులు, బ్రాహ్మణతర్ల గ్రామ పెద్దలు శ్రీ శ్రీ శ్రీ రఘుపాత్రుని భాస్కరరావు మరియు శ్రీ శ్రీ శ్రీమతి రఘుపాత్రుని అమ్మలమ్మ దంపతుల దివ్య ఆశీస్సులతో వారి కుటుంబ సభ్యులు, బంధువుల మరియు స్థానిక టీడీపీ నేత, బ్రాహ్మణతర్ల PACS డైరెక్టర్ అయిన శ్రీ రఘుపాత్రుని సుదర్శనరావు గారి సౌజన్యం తో కొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. వీరికి అభినందనలు.




11) పరాభవ నామ సంవత్సర చైత్రశుద్ధ పాడ్యమి గురువారం అనగా మార్చి 19 వ తేదీన విశాఖపట్నం ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో జరిగిన సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ ఉగాది వేడుకలలో భాగంగా ఇటీవల హైకోర్టు లో కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన ప్రముఖ న్యాయవాది శ్రీ పట్నాయకుని చంద్రమౌళి గారిని ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు గొడబ గౌరీ ప్రభాకర్ దాస్ గారి సారధ్యంలో ముఖ్య అతిధులు శ్రీ మంత్రి రాజశేఖర్ మరియు అల్లెన రమేష్ కుమార్ గారి సమక్షంలో కార్యవర్గం ఘనంగా సత్కరించగా తనకి జరిగిన సత్కారానికి చంద్రమౌళి కృతజ్ఞతలు తెలియజేసారు.



# సమాజ వార్తవాహిని

## ఉగాది, రామ నవమి వేడుక ల్లో శిష్టకరణములు

12) శిష్టకరణ రచయితలకు ఉగాది పురస్కారాలు శ్రీకాకుళం: జిల్లా శిష్టకరణ రచయితలకు పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా స్థానిక గ్రాండ్ రెస్టారెంట్ లో తెలుగు రచయితల వేదిక నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు శిష్టకరణ రచయితలకు పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు పొందిన వారిలో పోలుమహంతి జగన్మోహనరావు, బలివాడ మల్లేశ్వరరావు,రఘుపాత్రుని వెంకట రమణమూర్తి, వాండ్రంగి కొండలరావు, డబ్బీరు గోవిందరావు, మణిపాత్రుని నాగేశ్వరరావు, ఎం.తిరుమలరావు తదితరులు ఉన్నారు



13) రఘుపాత్రునికి ఉగాది సాహితీ పురస్కారం: జె.సి.ఐ, లయన్స్ క్లబ్,రోటరీ క్లబ్ సంయుక్త నిర్వహణలో స్థానిక టి.టి.డి కళ్యాణమండపంలో జరిగిన ఉగాది వేడుకల్లో పట్టణమునకు చెందిన తెలుగు రచయితల వేదిక ప్రధాన కార్యదర్శి రఘుపాత్రుని వెంకటరమణమూర్తి కి సాహితీ పురస్కార ప్రదానం చేశారు. సంస్థల ప్రతినిధులు, నటుకుల మోహన్, శ్రీనివాస్,సాయిబాబాబి.ఉమామహేశ్వరరావు తదితరులు రమణమూర్తి ని దుశ్శాలువతో సత్కరించి, జ్ఞాపిక,ప్రశంసా పత్రాన్ని అందజేశారు



14) విజయనగరం జిల్లాలో గజపతినగరం మారుతినగర్ లో శిష్ట కరణములచే నిర్మించబడిన షిర్డీ సాయిబాబా ఆలయం వారిచే శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ పాత్రేరు వారి కళ్యాణ మండపంలో సీతారాముల కళ్యాణం జరిపించడం జరిగినది. ఆలయ ధర్మకర్త శ్రీ పాత్రెరు గౌరీ జగన్మోహనరావు దంపతులు అధ్యక్ష కార్యదర్శిలు దేముడు, సుధాకర్ పట్నాయిక్ దంపతులు, పక్కి గోపీనాథ్ పట్నాయక్ దంపతులు రేగ సురేష్ ( గోవింద) బెహరా నాగభూషణరావు, బిత్తరపాటి ప్రసాదరావు, బగ్గాం దామోదర్, జయతి రవి కుమార్ మరియు శిష్టకరణ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



15) విశాఖపట్నంVUDA బాలల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ గారి చేతులమీదుగా ఉగాది పురస్కారం అందుకుంటున్న శేఖరమంత్రి ప్రభాకర్ 19-3-26 ముఖ్యఅతిథుల సన్నిధిలో..



16) 27-3-2026 నాడు కరణాల పేట లో శ్రీ శ్రీ శ్రీ సర్వమంగళ అమ్మవారి పండగలకు విచ్చేసిన శ్రీ సదాశివుని రఘునాథరావు గారు మరియు శ్రీమతి సదాశివుని శారద దంపతులను శాలువ లతో సత్కరించి గౌరవించుకున్న మన ఆంధ్ర ప్రదేశ్ శిష్ట కరణం సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు గారు. వీరు మన శిష్ట కరణం సినీ దర్శకుడు, నిర్మాత అయిన శ్రీ SS పట్నాయక్ (Hyderabad) తల్లిదండ్రులు.



17) 27-3-2026 శ్రీరామనవమి నాడు మన శిష్ట కరణాల ఉమ్మడి కుటుంబాల లో క్రమం తప్పకుండా శ్రీ శ్రీ శ్రీ సర్వమంగళ (దుర్గాదేవి ) అమ్మవారి సంబరాలు ఘనం గా జరుపుకోవడం ఆనవాయితీ. ఈ సంప్రదాయం శ్రీకాకుళం జిల్లా బాలసీమ గ్రామం లోని డబ్బీరు వంశస్తులు, కరణాలపేట లోని రఘుపాత్రుని వంశస్తులు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ఈ పండగలు 27-3-2026 నాడు ఘనంగా జరుపుకున్నారు. బాలసీమ డబ్బీరు వారి ఇంటి అల్లుడు గా మన ఆంధ్ర ప్రదేశ్ శిష్ట కరణం సంఘం (63/1979) అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు గారు సకుటుంబ సమేతం గా హాజరయ్యారు. ఉదయం 9గంటలకు బాలసీమ డబ్బీరు వారింట్లో అమ్మవారి పవిత్రమైన సంబరాల పెట్టె ను దించి పూజ లో పాల్గొన్నారు. ఈ సంవత్సరం 16 కు పైగా మేకపోతులను సిద్ధం చేశారు (గత సంవత్సరం 30 మేకపోతులను అమ్మవారికి చూపించారు)..పూరంతా పిలుపుచేసి పండగ జరుపుకున్నారు. ఈ పండగలో అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి కోరికలు కోరుకున్నారు.. ముఖ్యంగా శిష్ట కరణాల చిరకాల వాంఛ అయిన OBC కోరిక నెరవేర్చాలని కోరారు.



బాలసీమ వెళ్ళడానికి ముందు శ్రీకాకుళం పెద్దపాడు లో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ అప్పన్నమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని కోడిపుంజు ను సమర్పించి కోరికలు కోరారు.

తరువాత కరణాలపేట వాస్తవ్యులు శ్రీ జగదీష్ దంపతుల ఆహ్వానం మేరకు, శ్రీ సదాశివుని కేశవరావు గారి ఆహ్వానం మేరకు ఆ గ్రామ పండగకు కూడా హాజరయి అక్కడ శిష్ట కరణ బంధువులకు సన్మానం చేశారు..తదుపరి కరణాలపేట కు పక్కా రోడ్ విషయం గా MLA MP లతో మాటాడినట్టు తెలిపారు..త్వరలో రోడ్ వేసేటట్టు ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. సన్మానం అందుకున్న వారిలో శ్రీ కేశవరావు, శ్రీ జగదీష్ ,శ్రీ దుర్గారావు, శ్రీ మణిపాత్రుని నాగేశ్వరరావు , డా బుడుమూరు సునీల్ కుమార్ ,శ్రీ రఘుపాత్రుని శివ గారు తదితరులున్నారు. గ్రామస్తుల తరపున శ్రీ ఉమామహేశ్వర రావు గారిని శ్రీ జగదీష్ గారు శాలువ తో సత్కరించారు. తదుపరి మధ్యాహ్న భోజనాలు చేశారు. శ్రీ శ్రీ శ్రీ కరణాల పేట సర్వమంగళ(దుర్గాదేవి) అమ్మవారిని దర్శించి శిష్ట కరణాల OBC ప్రసాదించమని కూడా కోరారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ రఘుపాత్రుని శివ కుటుంబసభ్యులు మేక పోతు ను అమ్మవారికి సమర్పించారు.

సంప్రదాయాన్ని తు చ తప్పకుండా పాటిస్తూ అమ్మవారి పండగలు నిర్వహిస్తున్న మన శిష్ట కరణ బంధువులకు అభినందనలు తెలియజేద్దాం

# కీర్తి కిరీటాలు

## ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్లో పేపర్ ప్రజెంట్ చేసిన నిరూప్ కుమార్

స్టాటిస్టికల్ ఎనాలిసిస్ ఆఫ్ ఎక్స్పరిమెంటల్ అండ్ అబ్జర్వేషన్ డేటా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్లో పేపర్ ప్రెజెంట్ చేసినందుకు రాజం వాసి శ్రీ జోగి మహంతి నిరూప్ కుమార్ కు సర్టిఫికెట్ పొందారు. శ్రీ నిరూప్ కుమార్ కుమార్ రాజాం స్వస్థలం, ప్రస్తుతం ఇస్రో బెంగళూరులో ఉన్నారు. వీరికి అభినందనలు.


CERTIFICATE
OF PRESENTATION
Google Scholar
NATIONAL CONFERENCE
International Conference on Statistical Analysis of Experimental and Observational Data (ICSAEOD-26)
21st February 2026 | Ahmedabad - India

This is to certify that J. Niroop Kumar affiliated with Indian Space Research Organisation, Bengaluru, Karnataka, India has presented a paper titled Statistical Validation Of Burn Rate Consistency In Syn-Sorted Solid Rocket Motor Boosters For The Gaganyaan Mission at the esteemed Conference organized by the National Conference (NC) held on 21st February 2026at Ahmedabad

CiteFactor | Dr. Tara Srivastava, Director | NC | Raj Kumar, Co-ordinator | Crossref



## కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్కు శ్రీ ఆదిబాబు



హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం లోని కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్కు అదనపు కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్గా హైదరాబాద్కు చెందిన న్యాయవాది శ్రీ లావుడి ఆదిబాబు ను భారత ప్రభుత్వం నియమించింది. తన నియామకానికి సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ ఆదిబాబుకు అభినందనలు.

## ఇంటక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శ్రీ రాజశేఖర్ కి అభినందన

ఐ.ఎన్.టి.యు.సి (ఇంటక్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన శ్రీ మంత్రి రాజశేఖర్ ని శిష్టకరణ జాతీయ, రాష్ట్ర, జిల్లా సంఘాల నాయకులు కలిసి అభినందించారు. శ్రీ ఎస్. ఎన్. కె మహంతి ఆధ్వర్యంలో సర్వ శ్రీ వెంకటేశ్వర బెనర్జీ, మంత్రి నరసింహ మూర్తి, డి. హరనాథ్, జయతి ఉమామహేశ్వరరావు, ఎన్. నరసింహారావు తదితరులు శ్రీ మంత్రి రాజశేఖర్ ని శాలువా కప్పి సత్కరించారు. ఇంటక్ జాతీయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న శ్రీ మంత్రి రాజశేఖర్ ఇంటక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడం పట్ల శిష్టకరణ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీ మంత్రి రాజశేఖర్ గారు మాట్లాడుతూ ఇంటక్ జాతీయ అధ్యక్షులుగా ఉన్న శ్రీ సంజీవరెడ్డి సారధ్యంలో కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేసి ముందుకెళ్తానని పేర్కొన్నారు. తనను అభినందించిన శిష్టకరణ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## మణిపాత్రుని దంపతులకు ఉగాది పురస్కార సన్మానం

మణిపాత్రుని క్రియేటివిటీ అకాడమీ (MCA) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కార అవార్డు వేడుకల్లో మణిపాత్రుని నాగేశ్వర రావు దంపతులకు జరిగిన సన్మానం.



## స్కూల్ సైన్స్ క్విజ్ లో చి.శ్రీ హృధిక విజేత



పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ క్విజ్ కాంపిటీషన్లో చి. డబ్బీరు శ్రీ హృదిక ప్రథమ స్థానం సాధించింది. విశాఖపట్టణం వాస్తవ్యులు శ్రీ డబ్బీరు సత్యప్రసాద్ రెండవ కుమార్తె. వీర్ పెద్ద కుమార్తె కుమారి హర్షవర్ధని లేఖ కళారత్న అవార్డు గ్రహీత.

## డా. నరేష్ కుమార్ కు సి.వి. రామన్ అవార్డు



అక్షరజ్ఞానజ్యోతి. విశాఖపట్నం: ప్రముఖ భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కొండవలస నరేష్ కుమార్ కు డా. సి.వి. రామన్ అవార్డును విశాఖపట్నం లోని డాబా గార్డెన్స్ లో ఉన్న ప్రెస్ క్లబ్ లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా అందజేశారు. ఈ విషయం డా. సి.వి. రామన్ మెమోరియల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె. కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరి సతీమణి కె. జయశ్రీ, కుటుంబ సభ్యులు, సి.వి. రామన్ మెమోరియల్ ఆర్గనైజేన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞానేశ్వర్ చే ప్రవచనం




8-3-2026 నాడు శ్రీకాకుళం పట్టణం లోని ఉపనిషన్మందిరం లో ప్రముఖ ప్రవచనకర్త, శ్రీకాకుళం కు చెందిన మన శిష్టకరణం రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ శ్రీ డబ్బీరు జ్ఞానేశ్వర్ పట్నాయక్ "హనుమంతుడు- కార్యసాధకుడు" అనే అంశం మీద ఆధ్యాత్మిక ప్రవచనం ఆహుతుల సమక్షంలో అందరినీ ఆకట్టు కొనేటట్టు చేశారు. వీరికి అభినందనలు.

# కీర్తి కిరీటాలు

## గ్రూప్ 2లో ఏఎస్‌ఓ సాధించిన రాయగడ చైతన్య



గ్రూప్ 2 ఫలితాలలో జీఎంవలస మండలంలోని పిప్పల భద్ర గ్రామానికి చెందిన శ్రీ రాయగడ చైతన్య సత్తా చాటాడు. ఏపీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో ఏఎస్ఓ ఉద్యోగం సాధించారు. ఆయన మండలంలోని పిప్పల భద్ర గ్రామ స్వగ్రామం అయినప్పటికీ ప్రస్తుతం విజయనగరంలో నివాసం ఉంటున్నారు. శ్రీ చైతన్య తండ్రి శ్రీ రాయగడ రామశంకర్ రావు మందుల దుకాణం నడుపుతున్నారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ నిరంతర శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం తోనే ఈ ఫలితం సాధించానని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా చిన్నప్పటి నుంచి ఉపాధ్యాయుల బోధనలు తమ ఉన్నత స్థితికి తీసుకొచ్చాయని చైతన్య తెలిపారు. తన కుమారుడు ఏఎస్ఓ ఎంపిక కావడంపై తల్లిదండ్రులు శ్రీ రాయగడ రామ శంకర్రావు శ్రీమతి భారతి ఆనందం వ్యక్తం చేశారు. చైతన్య శ్రీమతి రాజేశ్వరి కుప్పిలి (రాయగడ) వారి రెండో అన్నయ్య బలరామకృష్ణ రావు కరణం పిప్పల భద్ర గారి మనవడు.

## హాంకాంగ్ లో విమెన్ లీడర్స్ ఇన్ ఎనర్జీ అవార్డ్స్ అందుకున్న బిందు మాధవి

10-3-2026 నాడు ది బ్యాటరీ షో ఆసియా వారి ఆధ్వర్యంలో హాంకాంగ్ లో జరిగిన ఒక కార్యక్రమం లో 16 మంది అత్యుత్తమ మహిళలకు ప్రతిష్ఠాత్మకమైన విమెన్ లీడర్స్ ఇన్ ఎనర్జీ అవార్డ్స్ ను ప్రదానం చేశారు. అందులో మన శిష్ట కరణం ప్రముఖ మహిళశ్రీమతి బిందు మాధవి పోలుమహంతి (Bindu Madhavi Polumahanti, Director - Policy and Regulatory, India Energy Storage Alliance) ఒకరు. వీరికి అభినందనలు. వీరు మాజీ రెవెన్యూ మంత్రి గారికి వ్యక్తిగత సహాయకులు గా సేవలందించిన కీ శే పోలుమహంతి రాజేశ్వర రావు కుమార్తె.




## శ్రీ చౌధరి రాధాకృష్ణ కు 'ఉదయభాస్కర్ సేవారత్న'



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ చౌధరి రాధాకృష్ణ కు 'ఉదయభాస్కర్' సేవారత్న రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం లభించింది. శ్రీకాకుళం నగరానికి చెందిన మణిపాత్రుని క్రియేటివ్ అకాడమీ ఆధ్వర్యంలో రాధాకృష్ణను ఈ అవార్డుకు ఎంపిక చేసారు. శ్రీకాకుళం కేంద్ర గ్రంథాలయం కళావేదికలో అకాడమీ వ్యవస్థాపకులు మణిపాత్రుని నాగేశ్వరరావు, అధ్యక్షులు భాగ్యలక్ష్మి, కార్యవర్గ సభ్యుల నేతృత్వంలో కన్నుల పండుగగా ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి, జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి, విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి బలివాడ మల్లేశ్వరరావు చేతుల మీదుగా శాలువా, పూలమాల, జ్ఞాపిక, కిరీటధారణలతో ఉదయభాస్కర్ సేవారత్న రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాన్ని చౌధరి రాధాకృష్ణ స్వీకరించారు. విద్య, సాహిత్య, పరిశోధన, సేవా రంగాల్లో విశిష్ట సేవలనందజేసి అనేక జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రశంసలు, అవార్డులు, సత్కారాలను రాధాకృష్ణ పొందియున్నారు.


హైస్కూల్ విద్యార్థిగా ఉన్నప్పుడే సైన్స్ క్లబ్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన, శాస్త్రీయ దృక్పథం అలవరచడంలో విశేష కృషి చేసారు. జూనియర్ రెడ్ క్రాస్ శ్రీకాకుళం జిల్లా సమన్వయాధికారిగా సేవలందజేసి సుమారు వంద పాఠశాలల్లో జె.ఆర్.సీ.గ్రూపులను ఏర్పాటుచేసి విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని కల్పించారు. ఈ కాలంలో జె.ఆర్.సీ, వై.ఆర్.సీ విద్యార్థులు కోహిమా (నాగాలాండ్), తిరునల్వేలి (తమిళనాడు), బెంగళూరు, కురుక్షేత్ర (హర్యానా), భువనేశ్వర్, హైదరాబాద్ లలో జరిగిన జాతీయ సమైక్యతా శిబిరాల్లో రాధాకృష్ణ పాల్గొని, నాటి గవర్నర్ చేతుల మీదుగా బంగారు పూత పూసిన వెండి పతకం, ప్రశంసాపత్రాలతో పురస్కార సత్కారాలు అందుకున్నారు.

కేంద్ర ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్ర కు అనుబంధంగా నెలకొల్పిన జిల్లా యువజన సారథ్య సంఘం డైరెక్టర్ గా సేవలందించిన రాధాకృష్ణ సారవకోట సమితి లో సుమారు వంద యువజన సంఘాల ఏర్పాటుకు ప్రోత్సహించి వారిద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విశేష సేవలనందించారు. అక్షరాస్యతా కార్యక్రమంలో భాగంగా ప్రారంభించిన అక్షర క్రాంతి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి, వేలాది మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసారు. ఎ.పి.టి.ఎఫ్ వారి ఉపాధ్యాయ ప్రగతి పత్రిక సంపాదకులుగా, ఈ సంఘ సారవకోట సమితి కార్యదర్శిగా పనిచేసి ఉపాధ్యాయ లోకానికి ఎనలేని సేవలందించారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సంఘం జాతీయ అధ్యక్షులుగా, అనేక సేవా సంస్థల్లో సభ్యునిగా విభిన్న రంగాల్లో విశిష్ట సేవలనందజేస్తున్న రాధాకృష్ణకు సేవారత్న అవార్డును ప్రదానం చేయడం సముచితమైనదని కొనియాడుతూ అవార్డు ప్రదాన సభలో వక్తలు ముక్తకంఠంతో పేర్కొన్నారు.

## నేపథ్య గాయనిగా హారిక ప్రసాదిని

అందరికీ నమస్కారం .




నేను హారిక ప్రసాదిని. రాధయాన్ అనే సినిమా లో "ఆ బ్రహ్మ దాచుకున్న" అనే పాట పాడటం జరిగింది. ఇది త్వరలో థియేటర్ లో రిలీజ్ కానుంది. ఈ పాట అందరూ విని నన్ను bless చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. Spotify లో కూడా ఇది available గా ఉంది. థ్యాంక్యూ. ఒక playback singer గా నన్ను సపోర్ట్ చేస్తూ ఒక రోజు స్టేటస్ పెట్టారు అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. Thank you so much.

https://youtu.be/kRjrCiEpJeo?si=o3Y6Dg_lPXzdKBFB

- Harika Prasadini Sadashivuni




దయచేసి మన శిల్పకళ గాయని మరియు వ్యాఖ్యాత అయిన చి. హారిక ప్రసాదిని సదాశివుని ని ప్రోత్సహించండి. రెండు రాష్ట్రాలలో మీ కుటుంబ కార్యక్రమాలలో మరియు వేడుకలలో ఆమెకు అవకాశం ఇవ్వండి. ఆమె చక్కగా ప్రదర్శన ఇస్తారు.

- సదాశివుని లక్ష్మణ రావు

# కీర్తి కిరీటాలు

## సీఈవోగా సుధీర్

ఢిల్లీ వాస్తవ్యులు, శ్రీ దళమంతరావు సుధీర్ అదానీ గ్రూప్ కంపెనీ అయిన GCC Enterprise అనే కంపెనీ కి CEO గా బాధ్యతలు త్వరలో చేపడుతున్నందుకు అభినందనలు.



## మాజీ సైనికోద్యోగి శ్రీ గణపతి పట్నాయక్ కు జాయింట్ యాక్షన్ కమిటీ సత్కారం

టెక్కలి ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అయినటువంటి సదా శివుని గణపతి పట్నాయక్ గారికి జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్ దగ్గర జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఘన సన్మానం చేసితిరి. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ ఎస్ ఎన్ మూర్తి గారు ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ గౌరవాధ్యక్షులు మరియు జనరల్ సెక్రెటరీ టెక్కలి మాజీ సైనికుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవిందరాజులు సభ్యులంతా పాల్గొని, గౌరవ వందనాలు తెలియజేశారు.



## ఒకేసారి ఐదుఆ ఉద్యోగాలకు ఎంపిక అయిన డబ్బీరు నిఖిత



ఈ యువతి చదువే ప్రపంచంగా ఎంచుకుని ముందుకు సాగింది. తండ్రి పడే కష్టాన్ని చిన్నతనం నుంచి చూసి ఎలాగైనా ఉన్నతంగా జీవించాలని భావించి ఆ దిశగా అడుగులు వేసింది. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని, తనలా కష్టపడకూడదని తండ్రి చెప్పిన మాటలే స్ఫూర్తిగా తీసుకుని వివిధ పరీక్షలకు హాజరైంది. ఆమె కష్టం ఫలించింది. తండ్రి కలలను నిజం చేస్తూ ఒకేసారి ఐదు ఉద్యోగాలకు ఎంపికై తన కుటుంబంలో ఆనందాన్ని నింపింది. శ్రీకాకుళం నగరంలోని జడ్పీ ఎదురుగా ఉన్న ఏపీ హెచ్బీ కాలనీకి చెందిన కుమారి డబ్బీరు నిఖిత ఐదు ఉద్యోగాలను ఒకేసారి ఎంపికై ఆదర్శంగా నిలిచింది. వివరాలిలా ఉన్నాయి.

హౌసింగ్ బోర్డుకాలనీకి చెందిన డబ్బీరు శివకేశవ పట్నాయక్, తల్లి భాగ్యలక్ష్మి కుమార్తె కుమారి నిఖిత. తండ్రి మెడికల్ రిప్రజెంటేటివ్గా పనిచేస్తుండగా, తల్లి గృహిణి. వీరికి మరో కుమారుడు ఉన్నారు. నిఖిత ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు శ్రీకాకుళం లోనే చదువుకుంది. ఇంటర్ బైపీసీలో జిల్లా ప్రథమంగా నిలిచి అప్పటి సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అందుకుంది.

అనంతరం నైరా వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చరల్, భువనేశ్వర్లో ఎమ్మెస్సీ పూర్తి చేసింది. పట్టు దలతో చదివి ఒకేసారి ఐదు బ్యాంకు ఉద్యోగాలను సాధించింది. ఐబీపీఎస్ పరీక్ష ద్వారా క్లర్కు, పీవో ఉద్యోగా లకు, ఎస్బీఐలో క్లర్కు పోస్టుకు ఎంపికైంది. అలాగే ఎస్ఐసీలో ఏఏవో, ఆర్ఆర్బీలో పీవో పోస్టులకు ఇంటర్వ్యూకి ఎంపికైంది. ప్రస్తుతం కెనరాబ్యాంకులో పీవో ఉద్యోగానికి సంబంధించి శిక్షణ పొందుతోంది. ఇదిలా ఉండగా తమ కుమార్తె ఐదు పోస్టులకు ఎంపికకా వడంపై తల్లిదండ్రులు శివకేశవ పట్నాయక్, భాగ్యలక్ష్మి హర్షం వ్యక్తంచేశారు.

## ఐఇఐ, బెంగళూరు చే డా. భీమారావుకు సత్కారం

బెంగళూరులోని కర్ణాటక రాష్ట్ర కేంద్రంలోని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా ఇటీవల ఫిబ్రవరి 27న డాక్టర్ రఘుపత్రుని భీమారావు మరియు ఆయన భార్యను సత్కరించింది.




## ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఛైర్మన్గా డా. భీమా రావు

Dr. Raghupatruni Bhima Rao, who has taken charge on 22 March 2026 as the Chairman of the Engineering Staff College of India (The Institution of Engineers India, Kolkata) Gachhi Bowl, Hyderabad, has been felicitated on the occasion of the world Water Day 22 March 2026.



## యూకే ప్రభుత్వ మెటాసైన్స్ యూనిట్ చే డాక్టర్ భీమారావు కు అరుదైన గౌరవం



యూకే ప్రభుత్వ మెటాసైన్స్ యూనిట్ మరియు ససెక్స్ విశ్వవిద్యాలయం తమ ప్రభుత్వ ప్రాజెక్టులను మూల్యాంకనం చేయడానికి ఆరుగురు నిపుణులను ఎంపిక చేశాయి. టైటానియం ప్రాజెక్టు నిపుణులలో డాక్టర్ రఘుపాత్రుని భీమారావు ఒకరు. అభినందనలు.

# కీర్తి కిరీటాలు

## శ్రీమతి శశికళకు పిహెచ్.డి ప్రదానం




శ్రీకాకుళం మందస మండలం హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ టు లో ఇంటర్మీడియట్ తెలుగు సబ్జెక్ట్ బోధిస్తున్న పి.జి ఉపాధ్యాయిని శ్రీమతి బలరాంమహంతి శశికళకు "ఉత్తరాంధ్ర కథా సాహిత్యం" పై రాసిన సిద్ధాంత గ్రంథానికి (థీసిస్) పిహెచ్.డి పట్టా లభించింది.

ఈమె పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ పర్యవేక్షణలో సుప్రసిద్ధ మహిళా సైంటిస్ట్ డాక్టర్ శశికళ సిన్హా చేతులమీదుగా పిహెచ్.డి డాక్టరేట్ పట్టాను స్వీకరించారు.మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖ విభాగాధిపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి గైడ్ గా వ్యవహరించారు. తన జీవిత భాగస్వామి బలివాడ వేంకటరమణ ప్రోత్సాహం మేరకు ఈ స్థాయికి తాను రాగలిగానని డాక్టర్ శశికళ కృతజ్ఞతా పూర్వకంగా తెలిపారు. ఈమె ఉత్తరాంధ్ర రచయిత గంటేడ గౌరునాయుడు కథా సాహిత్యంపై మదురై కామరాజ్ యూనివర్సిటీ నుంచి ఎం.ఫిల్ పొందారు. వాల్మీకి, ఉషశ్రీల సుందరకాండపై తులనాత్మక అధ్యయనం చేసి మరో ఎం.ఫిల్ డిగ్రీని సొంతం చేసుకున్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఇడి, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ తెలుగు పట్టాను,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ ఆంగ్లం పట్టాను పొందారు. కర్నాటక గాత్ర సంగీతంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి డిప్లొమాను పొందారు.

ఈమె కవయిత్రిగా, మంచి వక్తగా, సుప్రసిద్ధ వైణికురాలిగా, విద్యలరాణిగా ఎనలేని గుర్తింపు తెచ్చుకున్నారు. 1990నుంచి ఉపాధ్యాయ వృత్తిలో అరంగ్రేటం చేశారు. విజ్ఞాన్ విద్యా సంస్థల్లోను, ఎ.పి.ఆర్.ఇ.ఎ సొసైటీ పాఠశాలలో పనిచేసిన అనంతరం డి.ఎస్.సిలో మంచి ర్యాంకుతో ఎంపికై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయినిగా కొనసాగుతున్నారు.

ఈమె పెద్ద కుమార్తె నీలిమ చెన్నై లో సాఫ్ట్వేర్ ఇంజినీర్ గా పనిచేస్తున్నారు. చిన్న కుమార్తె సాధన లండన్ లో డెంటిస్ట్ గా పనిచేస్తున్నారు. ఇద్దరు అల్లుళ్లు సాఫ్ట్వేర్ ఇంజినీర్లే. తాజాగా పిహెచ్.డి పట్టాను పొందిన ఈమెను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డేపల్లి గోపీచంద్, తోటి ఉపాధ్యాయులు బహుధా అభినందించారు.

## అన్నదమ్ములకు అత్యున్నతపట్టాల అందజేత









విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ 91వ, 92వ కన్వకేషన్ వేదికపై ఒక అరుదైన ఘట్టం చోటు చేసుకుంది. హాజరైన సభాసదులు మురిసిపోయే కన్నుల పంట ఆ దృశ్యం. అన్నదమ్ములిద్దరూ ఒకేసారి అత్యున్నతమైన పట్టాలను స్వీకరించిన ఘనమైన వేడుక. వివరాల్లోకెళితే విశాఖపట్నం షీలానగర్ ప్రాంతంలో నివసిస్తున్న కుదమ గోపి, లత అను దంపతులకు విద్యావ్యవస్థ అంటే అమితమైన ఇష్టం. విజ్ఞానానికి సంబంధించిన అంశాలకు నిరంతరం ప్రాధాన్యమిస్తుంటారు. వీరు సాధారణ మధ్య తరగతి కుటుంబమైనా శక్తికి మించి, వీరి ఇద్దరి కుమారులనూ చదివించారు. కాబట్టే ఈ దంపతులు నేడు ఎందరికో ఆదర్శప్రాయమైనారు. అమ్మానాన్నల ఆశయాన్ని గౌరవిస్తూ, కుదమ మణికంఠ సాయి శ్రీనివాస్, కుదమ సాయి చరణ్ లనే ఆ సోదర ద్వయం గొప్ప విద్యార్హతలు సాధించి నేడు అందరి ప్రశంసలు పొందారు.

పెద్ద కుమారుడు మణికంఠ సాయి శ్రీనివాస్ ఆంధ్రా యూనివర్సిటీలో బి.టెక్, ఆంధ్రా యూనివర్సిటీలోనే ఎం.టెక్ ను ఎలక్ట్రానిక్ ఇ.సి.ఇ.విభాగంలో పూర్తి చేసి, ప్రస్తుతం బెంగుళూరు పారస్ డిఫెన్స్ ప్రయివేట్ లిమిటెడ్ లో ఉద్యోగిగా సేవలందిస్తున్నారు.

రెండో కుమారుడు సాయి చరణ్ ఆంధ్రా యూనివర్సిటీలో బి.టెక్ చదివి, రూర్కెలా నిట్ లో ఎం.టెక్ ను పెట్రో కెమికల్ విభాగంలో పూర్తి చేసి, హైదరాబాద్ ఐ.ఐ.టీ.లో పి.హెచ్.డి. ద్వితీయ సంవత్సరం పూర్తి చేయనున్నారు.

వీరిద్దరికీ విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీలో 91వ, 92వ కన్వకేషన్ సందర్భంగా వైస్ ఛాన్సలర్ చేతులమీదుగా సదరు విద్యార్హతల పట్టాలను ప్రదానం గావించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ముఖ్య అతిథులుగా హాజరుకాగా, వారి సమక్షంలో ఈ గౌరవ సత్కారం స్వీకరించిన అన్నదమ్ములిద్దరూ, అందరిచే మిక్కిలి అభినందనలు పొందారు. పెద్ద కుమారుడు మణికంఠ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో సైంటిస్ట్ గా దేశానికి, ప్రపంచానికి సేవలనందిస్తానని అన్నారు. అలాగే రెండవ కుమారుడు సాయి చరణ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రొఫెసర్ గా పనిచేసి విద్యార్థులను విజ్ఞానులుగా తీర్చిదిద్ది దేశానికి అందిస్తానని అన్నారు.

కుదమ గోపి, లత దంపతులను, కుమారులిద్దరినీ వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ పైడిమాంబా కళానికేతన్ అధ్యక్షులు గా శ్రీ సూర్య పాత్రో



విజయనగరం లో 15-3-2026 నాడు శ్రీ పైడిమాంబా కళానికేతన్ వారి నూతన కార్యవర్గం ఎన్నికలలో మన శిష్ట కరణం ప్రముఖులు, విజయనగరం కు చెందిన శ్రీ రావివల్లి సూర్య పాత్రో అధ్యక్షులు గా ఎన్నికయ్యారు. వీరికి అభినందనలు.

# సంపాదకీయం

## సంతోషమే సగం బలం...

అశేష శిష్టకరణ బంధుగణం కు "లేఖ" హృదయపూర్వక నమస్సుమాంజలి.

నూతన సంవత్సరం ఆహ్లాదంగా సంతోషముగా గడిపారని మన వారి సమాచార విశ్లేషణ చెపుతుంది. అలాగే సంవత్సరము అంత సాగాలని మనసారా కోరుకుంటూ.. ఈ కొత్త సంవత్సరము లో మనకి కార్పొరేషన్ రావాలని.. అందరు కలిసికట్టు గా ప్రయత్నించాలని విన్నపం. మనకు ఇష్టమైన పదం ఐక్యత .. అందరం మాట్లాడుతాము ఐక్యత కావాలని కానీ ఆచరణలో?? ఓబీసీ ప్రయత్నం ఎప్పుడు విజయవంతంతెలియదు కనీసం కార్పొరేషన్ వస్తే దాని ద్వారా అయినా కొంత బెనిఫిట్ జరుగుతుంది. పోతే, పాలించే పార్టీలో ఉన్న వారే ప్రయత్నం చేయాలి కాకుండా అందరూ అన్ని రాజకీయ వర్గాల్లో ఉన్నవారు కలిసికట్టుగా పోరాడితే తప్పక వస్తుంది. మనం ఆశావాదులం కదా.

మనందరం సంతోషంగా ఉంటే సగం బలం అంటారు. సంతోషం ఉండడానికి కావలసిన మానసిక పరిపక్వత చూద్దాము.సంతోషంగా ఉండటం శరీరానికి శక్తిని ఇస్తుంది. మనసు ప్రశాంతంగా ఉంటే పనులు సులభంగా పూర్తవుతాయి. ఆనందం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది జీవితాన్ని ఉత్సాహంగా ఉంచుతుంది.

సానుకూల ఆలోచనలు సంతోషానికి మూలం.* పాజిటివ్ గా ఆలోచిస్తే సమస్యలు చిన్నగా కనిపిస్తాయి. మనసు ధైర్యంగా ఉంటుంది. జీవితం మీద నమ్మకం పెరుగుతుంది. ఆరోగ్యం మరియు ఆనందం కలిసి ఉంటాయి.* శరీరం బాగుంటే మనసు సంతోషంగా ఉంటుంది. సరైన జీవనశైలి ఆనందాన్ని పెంచుతుంది. ఇది శక్తిని పెంచుతుంది.

సంబంధాలు సంతోషాన్ని పెంచుతాయి.* కుటుంబం మనకు బలం ఇస్తుంది. స్నేహితులు మనసుకు ఆనందం ఇస్తారు. ప్రేమ బంధాలను బలపరుస్తుంది. నవ్వు సంతోషానికి చిహ్నం.రోజూ నవ్వడం ఆరోగ్యానికి మంచిది. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. మనసును హాయిగా ఉంచుతుంది. సంతృప్తి సంతోషానికి పునాది.అత్యాశ మనసును బాధిస్తుంది. ఉన్నదానితో సంతోషంగా ఉండాలి. ఇది శాంతిని ఇస్తుంది. క్షమించడం మనసుకు శాంతి ఇస్తుంది. ద్వేషం మనసును భారంగా చేస్తుంది. క్షమిస్తే ఆనందం పెరుగుతుంది. సంబంధాలు బలపడతాయి. సమయాన్ని సంతోషంగా గడపాలి.* ప్రతి క్షణాన్ని ఆస్వాదించాలి. వృథా సమయం తగ్గించాలి. ఇది జీవితం మెరుగుపరుస్తుంది. సహాయం చేయడం ఆనందాన్ని ఇస్తుంది. ఇతరులకు సహాయం చేస్తే తృప్తి లభిస్తుంది. మంచి పనులు మనసును నింపుతాయి. ఇది నిజమైన సంతోషం. ప్రకృతితో దగ్గరగా ఉండాలి.* పచ్చని వాతావరణం మనసును ప్రశాంతం చేస్తుంది. తాజా గాలి శక్తిని ఇస్తుంది. ఇది ఆనందాన్ని పెంచుతుంది. మీపై నమ్మకం ఉండాలి. ఆత్మవిశ్వాసం శక్తిని పెంచుతుంది. భయాన్ని దూరం చేయాలి. విజయం సాధ్యమవుతుంది. కొత్త విషయాలు నేర్చుకోవాలి.* జ్ఞానం ఆనందాన్ని పెంచుతుంది. ప్రతి రోజు కొత్తగా ఆలోచించాలి. ఇది ఉత్సాహాన్ని ఇస్తుంది. లక్ష్యాలు ఉండాలి.* జీవితానికి దిశ అవసరం. లక్ష్యాలు మనల్ని ముందుకు నడిపిస్తాయి. సాధించినప్పుడు ఆనందం పెరుగుతుంది. ఒత్తిడిని తగ్గించాలి.* చిన్న విషయాలకు ఎక్కువగా ఆలోచించకండి. ధ్యానం శాంతి ఇస్తుంది. మనసు తేలికగా ఉంటుంది.

సంతోషంగా జీవించడం అలవాటు చేసుకోండి. ప్రతి రోజు ఆనందంగా ఉండాలి. మనసు సంతోషంగా ఉంటే శక్తి పెరుగుతుంది. అదే సగం బలం.

*"సర్వే జన సుఖినోభవంతు:"*

*- జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

*ప్రధాన సంపాదకులు*

# ముఖాముఖీ

## ఒక హెచ్ ఆర్ ప్రొఫెషనల్ మరియు క్రికెటర్

ఈ నెల మన సమాజానికి చెందిన ఒక ఆసక్తికరమైన వ్యక్తిని కలుసుకుందాం. ఆయనే బలివాడ కొండలరావు పట్నాయక్. ఈయన BHELలో విశిష్టమైన వృత్తిని కొనసాగిస్తూనే, ఉన్నత స్థాయిలో క్రికెట్ కూడా ఆడారు.

***మీ బాల్యం మరియు విద్య గురించి చెప్పండి:***

నా అక్కచెల్లెళ్లు, తమ్ముడి మధ్య నా బాల్యం ఆరోగ్యకరంగా గడిచింది. నేను ప్రఖ్యాత స్టీవర్ట్ స్కూల్లో, ఆ తర్వాత స్టీవర్ట్ సైన్స్ కాలేజీలో చదివి, ఒడిశాలోని కటక్‌లో ఉన్న రావెన్‌షా కాలేజీ నుండి కామర్స్‌లో పట్టభద్రుడయ్యాను. బెర్హంపూర్ విశ్వవిద్యాలయం నుండి ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ లేబర్ వెల్ఫేర్‌లో ఎం.ఏ పూర్తి చేశాను.

***మీ ఉద్యోగ పర్వం?***

నేను 1988వ లో ప్రఖ్యాత ప్రభుత్వ రంగ సంస్థ అయిన మెస్సర్స్ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ లోని బెంగళూరు యూనిట్‌లో పర్సనల్ ఆఫీసర్‌గా నా వృత్తిని ప్రారంభించాను. ఆ సంస్థలో అడిషనల్ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్) స్థాయి వరకు ఎదిగి, 2022వ సంవత్సరంలో పదవీ విరమణ చేశాను. నా 34 సంవత్సరాల పదవీకాలంలో బెంగళూరు యూనిట్ మరియు నోయిడా కార్యాలయంలో పనిచేశాను. పదవీ విరమణ తర్వాత ఇప్పుడు బెంగళూరులో స్థిరపడ్డాను.

***హెచ్‌ఆర్ రంగంలోకి రావడం ఒక స్పృహతో తీసుకున్న నిర్ణయమా?***

నా పాఠశాల, కళాశాల మరియు విశ్వవిద్యాలయ రోజులలో చదువులో చురుకుగా ఉంటూ, క్రికెట్ కూడా ఆడుతూ, ఆ తర్వాత హెచ్‌ఆర్ రంగంలో కెరీర్ పై దృష్టి పెట్టాను. నేను బీహెచ్‌ఈఎల్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రైనీ (ఈటీ), హెచ్‌ఆర్ మరియు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఇండస్ట్రియల్ రిలేషన్స్ ఆఫీసర్ (ఐఆర్ఓ) పోటీ పరీక్షలలో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాను.

***మీ కెరీర్‌తో పాటు క్రికెట్ గురించి కూడా ప్రస్తావించడం ఆసక్తికరంగా ఉంది. మీరు ఏ స్థాయిలో ఆడారు?***

చదువులో రాణిస్తున్నప్పటికీ, నాకు క్రికెట్ పట్ల కూడా అమితమైన ఆసక్తి ఉండేది. మా రైల్వే కాలనీలోని ఒక సీనియర్ పొరుగువారి మార్గదర్శకత్వంలో, నేను రంజీ ట్రోఫీలో ఒడిశాకు ప్రాతినిధ్యం కూడా వహించాను. నా స్కూల్ నుండి యూనివర్సిటీ రోజుల వరకు, నేను రంజీ ట్రోఫీతో పాటు కూచ్-బెహార్ ట్రోఫీ, సి.కె. నాయుడు ట్రోఫీలలో ఒడిశాకు ప్రాతినిధ్యం వహించాను. రంజీ ట్రోఫీలో భాగంగా 1983-84లో ముంబైపై, 1984-85లో కర్ణాటకపై నాకౌట్ మ్యాచ్‌లు ఆడాను. ఇంటర్ జోనల్ కూచ్-బెహార్ ట్రోఫీలో తూర్పు జోన్‌కు ప్రాతినిధ్యం వహించాను. రోహింటన్ బరియా ట్రోఫీతో సహా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లలో ఆడాను. కిరణ్ మోర్, చంద్రకాంత్ పండిట్, లాల్‌చంద్ రాజ్‌పుత్, దివంగత దిలీప్ దోషి, అరుణ్ లాల్, సందీప్ పాటిల్, అశోక్ మంకడ్, రాజు కులకర్ణి, బ్రిజేష్ పటేల్, జి.ఆర్. విశ్వనాథ్ వంటి భారత జట్టు దిగ్గజాలతో తలపడే అవకాశం నాకు లభించింది.

బెంగాల్‌పై నేను ఆడిన 96 పరుగుల ఇన్నింగ్స్ నాకు సంతృప్తినిచ్చింది, ఇది ఒడిశా క్రికెట్ చరిత్రలో తొలిసారిగా ఒడిశాను రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ నాకౌట్ టోర్నమెంట్‌కు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించింది.

***కెరీర్ కోసం కష్టపడుతూ, క్రీడలపై ఆసక్తిని సమతుల్యం చేసుకోవడం ఒక సవాలు కదా? ఈ రెండింటికీ మీకు స్ఫూర్తి ఎలా లభించింది?***

మా తల్లిదండ్రులే నా దేవుళ్ళు. వారి మద్దతు, సాంత్వనం మరియు ప్రోత్సాహం నాకు సురక్షితమైన బాల్యాన్ని, అలాగే నా ఆసక్తులను మరియు చదువు, ముఖ్యంగా క్రికెట్ పట్ల నాకున్న అభిరుచిని కొనసాగించడానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చాయి. మా సోదరుడు బలివాడ భగవతి రావు, నా సోదరీమణులు రామమణి, హేమలత మరియు శైలజ నాకు నిరంతరం అండగా ఉంటారు. నా స్నేహితులు, BHELలోని నా సీనియర్లు; ఒడిశా క్రికెట్ అసోసియేషన్ (OCA)లోని సహచర క్రీడాకారులు, కోచ్‌లు మరియు నిర్వాహకులు అందరూ నాకు గొప్ప ప్రేరణనిచ్చారు.



***ఇక మన సమాజం విషయానికి వస్తే, శిష్టకరణాల గురించి మీ అభిప్రాయాలను పంచుకోండి.***

నేను నా శిష్టకరణ సమాజాన్ని ప్రేమిస్తాను. వారి పట్ల ఎల్లప్పుడూ సానుభూతితో ఉంటాను. మన సమాజం యొక్క విజయ గాథలను చూసి నేను ఆనందిస్తాను, వీలైనప్పుడల్లా వినయంగా సహాయం అందిస్తాను. యువ తరానికి నా శుభాకాంక్షలు మరియు తమతమ రంగాలలో విజయాలు సాధించిన పెద్దలందరికీ నా అభినందనలు.

***ప్రయాణం వంటి మరే ఇతర ఆసక్తులు మీకు ఉన్నాయా?***

నా కుమారుడు నిశాంత్, అమెరికాలోని బోస్టన్‌లో నివసిస్తున్నాడు. అమెరికాలోని కొన్ని రాష్ట్రాలను, అలాగే UAEని సందర్శించే అవకాశం నాకు లభించింది.

| | |
|---|---|
| తండ్రి | : దివంగత బలివాడ నరసింగరావు |
| తల్లి | : దివంగత బలివాడ ప్రభావతి |
| భార్య | : బలివాడ విజయలక్ష్మి |
| కొడుకులు | : నిశాంత్ |
| కూతురు | : అక్షిత |
| స్వస్థలం | : శ్రీకాకుళం |

నాకు ప్రయాణం అంటే చాలా ఇష్టం. మన గొప్ప దేశమైన భారతదేశంలోని అనేక ప్రాంతాలను నేను సందర్శించాను.

***మా పాఠకులతో మీరు పంచుకోవాలనుకుంటున్న విజయాలు ఏమైనా ఉన్నాయా?***

నేను బీహెచ్‌ఈఎల్‌లో ఉన్నప్పుడు, అఖిల భారత అంతర్ ప్రభుత్వ రంగ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొని, బీహెచ్‌ఈఎల్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాను. నేను కేఎస్‌సీఏ అంపైర్ల పరీక్షలో అర్హత సాధించి, వివిధ విభాగాలలో 100కి పైగా మ్యాచ్‌లకు అంపైరింగ్ చేశాను.

నా పదవీ విరమణ తర్వాత, నేను బెంగళూరులోని ఒక అకాడమీలో కోచింగ్ మరియు మెంటరింగ్ చేస్తూ, మరోసారి క్రికెట్‌తో అనుబంధం ఏర్పరచుకున్నాను. నాకు @bkrpatnaik అనే యూట్యూబ్ ఛానెల్ ఉంది, అందులో 'క్రికెటింగ్ షాట్స్ ఆడే మెళకువలు' నేర్పించే వీడియోలు ఉన్నాయి.

విద్యా రంగంపై నాకున్న అభిరుచి నన్ను "గ్రామర్ అన్‌లాక్డ్: మాస్టరింగ్ ఇంగ్లీష్ విత్ ఈజ్" అనే పేరుతో ఆంగ్ల వ్యాకరణంపై ఒక పుస్తకం రాయడానికి దారితీసింది.

నేను "క్వాలిటీ ఆఫ్ లైఫ్" అనే భావనపై ఒక మోడల్‌ను ప్రచురించాను, దీనికి 'కాపీరైట్ సర్టిఫికేట్' ఉంది మరియు ఇది నా యూట్యూబ్ ఛానెల్‌లో ఉంచబడింది. ఇది వ్యక్తిగత జీవితంలో విజయం మరియు సంతృప్తికి ఒక మార్గదర్శకాన్ని అందిస్తుంది.

***లేఖ గురించి ఏమైనా చెబుతారా?***

లేఖ సమాజంలో భాగమై, సమాచార పరంగా సమాజానికి ఒక గొప్ప వేదికను అందిస్తూ, మన సమాజ విజయాలను అందరికీ స్ఫూర్తిదాయకంగా ప్రదర్శించడానికి ఒక గొప్ప సేవ చేస్తోంది. తమ కఠోర శ్రమకు అన్ని అభినందనలకు అర్హులైన అంకితభావం గల బృందం సహాయంతో లేఖ నెలవారీ సంచికను వెలువరించడంలో అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. నా భావాలను వ్యక్తపరచడానికి లభించిన ఈ అవకాశానికి నా హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు.

*ఇంటర్వ్యూ: జె.వి. చంద్రబాబు*

# బహిరంగ వేదిక

## మహిళా దినోత్సవం సందర్భంగా యువ విజేతలను, విజయవంతమైన మహిళలను అభినందిద్దాం

మన చుట్టూ ఉన్న మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. కొంతమంది పురుషులు, 'అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని' మనం ఎందుకు జరుపుకోవాలి? ముఖ్యంగా మనం లింగ సమానత్వం కోసం పోరాడుతున్నప్పుడు, స్త్రీ పురుషులను సమాన వేదికపై ఎందుకు ఉంచకూడదు? అనే అభిప్రాయంతో ముందుకు రావచ్చు.

ఒక మహిళగా, లింగ సమానత్వం కోసం మనం ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని నేను భావిస్తున్నాను. తల్లిదండ్రులుగా, సమాజం, నగరాలు ఒక మహిళపై విభిన్నమైన అంచనాలను కలిగి ఉంటాయి. ఆమె చిన్నతనం నుండి యుక్తవయస్సు వరకు ఒక కుమార్తెగా, సోదరిగా; ఆ తర్వాత భార్యగా, తల్లిగా, కోడలిగా, ఆడపడుచుగా; ఇంకా ముందుకు అత్తగా మరియు అమ్మమ్మగా పోరాడవలసి ఉంటుంది. ఆమె ఎదుర్కొంటూ, ఎదుగుతున్న కొద్దీ ప్రతి పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. ఇక ఉద్యోగ మహిళలు, పారిశ్రామికవేత్తలు, విజేతలు మరియు ప్రతిభను వెలికితీసేవారి విషయానికొస్తే, వారు తమ పిల్లలు, భర్త, విస్తృత కుటుంబాల బాధ్యతలను సమతుల్యం చేసుకుంటూనే, తమ అభిరుచి, బలం మరియు బహుళ-పనులను చేయగల సామర్థ్యాలతో తమ కలలను సాకారం చేసుకోవడానికి కూడా పోరాడుతారు. ఇలాంటి సందర్భాలలో, మన సమాజంలో కూడా ఇప్పటికే రాణిస్తున్న యువతులు ఉన్నారని, అలాగే అన్ని అడ్డంకులను, సామాజిక కట్టుబాట్లను ఎదుర్కొని అద్భుతమైన పేరు సంపాదించుకున్న మహిళలు మన మధ్య ఎంతో మంది ఉన్నారని పంచుకోవడానికి నేను చాలా సంతోషిస్తున్నాను. 'లేఖ'తో నా అనుబంధం తర్వాత, మన మహిళలు చాలామంది తమ విజయాలు, ఆలోచనలు, ధైర్యం, సామర్థ్యాలు, వ్యాపార నైపుణ్యం, ఫ్యాషన్, వంట, ప్రతిభ వంటి విషయాలలో అందరిలోనూ ప్రత్యేకంగా నిలుస్తారని, అలాగే వివిధ రంగాలలో మన సమాజానికి కీర్తిని తెచ్చిపెట్టారని నేను గమనించాను. మనం ఇతర సమాజాలకు ఏమాత్రం దగ్గరగా లేమని భావిస్తూ, మనల్ని మనం తక్కువగా చూసుకోవడానికి ఒక సమాజంగా అలవాటుపడ్డాం. కానీ ఎందుకు? మనది చిన్న జనాభానే అయినా, మనలో చెప్పుకోదగ్గ విజయాలు సాధించిన వారు ఉన్నారు. కేవలం ప్రపంచంలో చాలామందికి మన గురించి తెలియదు, ఎందుకంటే చాలామంది మన కులాన్ని బహిరంగంగా బయటపెట్టరు లేదా అంగీకరించరు. కానీ ఈ తరంలో మనం మన మూలాలను గుర్తించకపోతే, మన పిల్లలు మన సమాజంలోని తోబుట్టువులతో లేదా బంధువులతో కలవలేని భవిష్యత్తును మనం సృష్టిస్తున్నట్లే అవుతుంది. అదే విధంగా, చాలామంది కుటుంబ మరియు బంధువుల వాట్సాప్ గ్రూపులకు కూడా దూరంగా ఉంటారు. ఈ విశిష్ట విజేతలను వారి తల్లిదండ్రులు ఎలా పెంచారో ఇప్పుడు పరిశీలిద్దాం. అమ్మాయిలను పంజరంలో బంధించకుండా, వారి కలలను సాకారం చేసుకునేందుకు ఉన్నత శిఖరాలకు ఎగరనిచ్చే తల్లిదండ్రులకు/భార్యాభర్తలకు/అత్తమామలకు హ్యాట్సాఫ్. కొందరు మద్దతు ఇవ్వకపోయి ఉండవచ్చు, కానీ ఒక అమ్మాయి ఎంతో కష్టపడి ఈ ప్రయాణం చేసినప్పుడు, ఆమె ఖచ్చితంగా గొప్ప ప్రశంసలకు అర్హురాలు. చాలా మంది, ముఖ్యంగా తల్లిదండ్రులలో ఇలాంటి భావజాలం ఉంటుంది: "ఓహ్, ఆమె ఒక అమ్మాయి, ఆమె (భారతీయ/పాశ్చాత్య) నృత్యం ఎలా కొనసాగించగలదు?"; "ఓహ్, ఆమె ఒక అమ్మాయి, బాడీ బిల్డింగ్ కేవలం మగవాళ్ళ కోసమే"; "ఓహ్, ఆమె ఒక అమ్మాయి, ఆమె మోడలింగ్ లేదా నటనలోకి ఎలా వెళ్ళగలదు? అది అంత 'మంచి' వృత్తి కాదు"; "ఓహ్, ఆమె ఒక అమ్మాయి, ఆమె ఈ కలలన్నిటితో ఒంటరిగా ప్రపంచమంతా ఎలా ప్రయాణించగలదు?" అసలు సమస్య చీకటి పట్ల భయం, సమాజంతో పోరాడి ఆమోదం పొందలేమోనన్న భయం, భవిష్యత్తులో పెళ్లి పట్ల భయం, చుట్టూ ఉన్న మగవాళ్ల వల్ల కలిగే ప్రమాదం. ఈ కళంకాన్ని మార్చడం అంత సులభం కానప్పటికీ, మన పరిమితుల్లోనే అనంతమైన అవకాశాలను సృష్టించుకోవచ్చు. తల్లిదండ్రులు దృఢంగా ఉండి, వివక్ష చూపకూడదనే భావనను పిల్లలలో పెంపొందిస్తే, అమ్మాయిలు కూడా నిర్భయంగా, ధైర్యంగా, స్వతంత్రంగా మారి జీవితాంతం పరిస్థితులను ఎదుర్కొంటారు. అంతమాత్రాన మద్యం సేవించడం, ధూమపానం, క్లబ్బులు, రాత్రిపూట విహారాలు, పబ్బులను ప్రోత్సహించడం కాదు.

## 1. సంజన శేఖరమంత్రి

*'మిస్ వెల్‌నెస్ వరల్డ్'లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు.*

***సమాజపు ఆలోచనా విధానాన్ని ఛేదిస్తూ ఆమె సాగించిన అద్భుత ప్రయాణం. సంజన మాటల్లోనే వినండి—***

3 ఏళ్ల వయసులో, బలం అనేది శరీర పరిమాణంతో కాకుండా, ఆత్మ-అంగీకారం మరియు దృఢత్వంతో నిర్వచించబడుతుందని నమ్మే మహిళగా నేను నిలబడ్డాను. బి.టెక్ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ నేపథ్యంతో, నేను ఎల్లప్పుడూ విజ్ఞానశాస్త్రంలోనూ, సమాజంలోనూ అడ్డంకులను అధిగమించాలనే తపనతో ఉన్నాను. థాయ్‌లాండ్‌లో జరిగిన మిస్ వెల్నెస్ వరల్డ్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం కేవలం ఒక బిరుదు మాత్రమే కాదు, నేను గర్వంగా మోసిన ఒక బాధ్యత.

ఇప్పుడు, మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ ఆల్ స్టార్స్‌లో నా దేశానికి మళ్లీ ప్రాతినిధ్యం వహించడానికి సిద్ధమవుతున్నప్పుడు, నా లక్ష్యం మరింత బలంగా అనిపిస్తోంది. నా వాదన శరీర సౌందర్యం పట్ల సానుకూల దృక్పథం (బాడీ పాజిటివిటీ) మరియు అందరినీ కలుపుకొని పోవడంపై ఆధారపడి ఉంది.

ప్రతి శరీరం గౌరవానికి, అభినందనకు, మరియు ప్రేమకు అర్హమైనదని నేను నమ్ముతాను. పెరుగుతున్నప్పుడు, సమాజం తరచుగా అందానికి సంకుచితమైన ప్రమాణాలను నిర్దేశిస్తుందని నేను తెలుసుకున్నాను. కానీ నేను ఆ ప్రమాణాలకు అనుగుణంగా నడుచుకోవడానికి బదులుగా, వాటిని సవాలు చేయాలని ఎంచుకున్నాను. నాకు, శరీర సౌందర్యం పట్ల సానుకూల దృక్పథం అంటే కేవలం రూపానికి సంబంధించినది కాదు.

అది భయం లేదా క్షమాపణ లేకుండా మీ వ్యక్తిత్వాన్ని స్వీకరించడం.

ఆత్మవిశ్వాసం అనేది పుట్టుకతో వచ్చేది కాదు, దాన్ని నిర్మించుకోవాలి అని అర్థం చేసుకోవడం. మరియు ఇది ప్రతిఒక్కరూ తాము గుర్తించబడ్డామని, విలువైనవారని భావించేలా ఒక అవకాశాన్ని కల్పించడం గురించినది. నా అందాల పోటీల ప్రయాణంలో, ఆమోదాన్ని ప్రోత్సహించడానికి నేను నా గొంతును ఉపయోగించాను. ఎప్పుడైనా తాము 'సరిపోము' అని భావించిన మహిళలకు నేను అండగా నిలుస్తాను. ఒక్కో అడుగు చొప్పున తమను తాము ప్రేమించుకోవడం నేర్చుకుంటున్న వారికి నేను అండగా నిలుస్తాను. సమ్మిళితత్వం అంటే, వారి రూపం కారణంగా ఎవరూ ఒంటరిగా మిగిలిపోకుండా చూడటం. అంటే, వైవిధ్యాన్ని దాని అన్ని రూపాల్లోనూ గౌరవించడం.

మరియు ఇది అందాన్ని దూరం చేసే విధంగా కాకుండా, సాధికారత కల్పించే విధంగా పునర్నిర్వచించడం. ఒక ఇంజనీర్‌గా మరియు అందాల పోటీల రాణిగా, నేను మేధస్సుకు మరియు భావవ్యక్తీకరణకు రెండింటికీ ప్రాతినిధ్యం వహిస్తాను. మీరు ఒకేసారి దృఢంగా, సున్నితంగా, ఆశయాలున్నవారిగా మరియు నిజాయితీగా ఉండగలరని చెప్పడానికి నేనే నిదర్శనం. నా ప్రయాణం కేవలం నాది మాత్రమే కాదు, తనను తాను నమ్మడానికి ధైర్యం చేసే ప్రతి అమ్మాయిది ఇది. మరియు ప్రపంచ వేదికపై నేను వేసే ప్రతి అడుగుతో, నేను ఒక సందేశాన్ని మోసుకెళ్తాను:

మీరు ఎలాగ ఉన్నారో అలాగే సరిపోతారని గుర్తించండి.

Visit : https://www.instagram.com/sanjana_sekharmantri?igsh=YnMydDVlMDgwd3Y1



# బహిరంగ వేదిక

## మహిళా దినోత్సవం సందర్భంగా యువ విజేతలను, విజయవంతమైన మహిళలను అభినందిద్దాం

### 2. ఐశ్వర్య రాజేష్

*దక్షిణ భారత చలనచిత్ర నటి*

ఐశ్వర్య రాజేష్ కు సంబంధించిన లింకులు

Instagram Link- https://www.instagram.com/aishwaryarajessh/

Interviews (YouTube): Search "Aishwarya Rajesh TED Talk"

https://en.wikipedia.org/wiki/Aishwarya_Rajesh

అనేక వ్యక్తిగత కష్టాలను ఎదుర్కొన్న తమిళ్, తెలుగు చిత్రసీమ నటి. ఈమె బీ.కామ్ పట్టభద్రురాలు మరియు 'మానడ మయిలాడ' అనే డ్యాన్స్ రియాలిటీ షో ద్వారా తన కెరీర్‌ను ప్రారంభించారు.

ఈమె మహిళా ప్రాధాన్య చిత్రాలలో విమర్శకుల ప్రశంసలు పొందిన నటనను కనబరిచారు మరియు గ్లామర్‌పై ఆధారపడకుండా వాస్తవిక నటనకు పేరుగాంచారు. దక్షిణాది చిత్రసీమలో ఉన్న "తెల్లని చర్మం గల కథానాయికల పక్షపాతం" అనే మూస ధోరణిని ఈమె బద్దలు కొట్టారు. ఫిల్మ్‌ఫేర్ సౌత్ (ఉత్తమ నటి)తో సహా పలు అవార్డులను గెలుచుకున్నారు. ఈమె చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయారు మరియు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఆమె తల్లి ఈమె ప్రయాణానికి గట్టిగా మద్దతు ఇచ్చారు మరియు నృత్య నేపథ్యం కూడా సహాయపడింది. ప్రారంభంలో పరిశ్రమ నుండి బలమైన అండ లేదు → స్వయంకృషితో విజయం సాధించారు. ఈమె ప్రయాణం భార్యాభర్తల మద్దతు కంటే స్వతంత్రంగా ఎదిగిన తీరును ప్రతిబింబిస్తుంది.

ఈమెకు నటులైన అమర్‌నాథ్ (తండ్రి తరపు తండ్రి), తండ్రి (రాజేష్) మరియు అత్త (శ్రీలక్ష్మి)తో సంబంధం ఉంది.









### 3. షణ్ముఖ ప్రియ

*భారతీయ గాయని*

షణ్ముఖ ప్రియకు సంబంధించిన లింకులు

YouTube: Search "Shanmukha Priya Indian Idol performances"

Instagram: https://www.instagram.com/shanmukhapriya_1920/

షణ్ముఖ ప్రియ ఒక భారతీయ గాయని. చిన్న వయసులోనే ఆమెలో ప్రత్యేకమైన స్ఫూర్తి, అధిక శక్తి, అద్భుతమైన గాన సామర్థ్యం, సాహసోపేతమైన ప్రదర్శన ఉన్నాయి. ఆమె కర్ణాటక సంగీతం, జాజ్, రాక్, పాప్‌లలో కూడా ప్రావీణ్యం కలిగి ఉంది. ఆమె 'పాడుత తీయగా', 'స రే గ మ ప లిల్ చాంప్స్' మరియు 'ఇండియన్ ఐడల్' వంటి అనేక ప్రముఖ రియాలిటీ టెలివిజన్ షోలలో కనిపించింది. సంగీతంలో బాల మేధావి. శాస్త్రీయ సంగీతం + వెస్ట్రన్ ఫ్యూజన్ వంటి వివిధ శైలులలో ప్రదర్శనలు ఇచ్చింది. ఆమె 'లైగర్' వంటి చిత్రాలలో ప్లేబ్యాక్ గాయనిగా పనిచేసింది – రిఫరెన్స్ ఓటీటీ ప్లే. ఆమె కుటుంబ నేపథ్యం చాలా బలమైనది. ఆమె శిక్షణకు, కెరీర్‌కు తల్లిదండ్రులు ఎంతగానో మద్దతు ఇచ్చారు. నిరంతర ప్రోత్సాహం ఆమెను వివిధ శైలులతో ప్రయోగాలు చేయడానికి సహాయపడింది. ప్రతిభావంతులైన ఆడపిల్లలకు ఆధునిక కుటుంబం ఇచ్చే మద్దతుకు ఇది








# బహిరంగ వేదిక

## కరణీకం

మాట నెమ్మది
మంచి మనసున్నది
చెప్పిన పని చేస్తాం
ఇచ్చిన మాటకు కట్టు
బడతాం. కరణీకమే మా ఆస్తి.

కులానికి పెద్దలం
కలిమికి పిన్నలం
ఘోషామా పద్ధతి
ఉన్నదానితో తృప్తి
పడతాం.
లేని దానిని ఆశించం.

మాట తప్పని మర్యాదస్తుతులం
చదివే మాకు ఆస్తి
మంచిగా చదువుకుంటాం
నమ్మకంగా ఉంటాం
అందర్నీ నమ్ముతాం
కరుణీకం మా హక్కు
మేమున్న పల్లె మా సామ్రాజ్యం..

*.. రచన రాజేశ్వరి కుప్పిలి (రాయగఢ)*

## "ఇంటిని చూడు.... ఇల్లాలిని చూడు..." అనే నానుడిలో

స్త్రీ తత్వం... స్త్రీ వారి వ్యక్తిత్వం... ఒక స్త్రీ ఆలోచన పరిపక్వత స్త్రీకి సహజంగా లభించే అద్భుత వరం ... అందుకు భారత వారసత్వం అత్యంత ఆమోదయోగ్యం

ఒక కుటుంబం వృద్ధి చెందాలన్నా....

ఒక దేశం అభివృద్ధిలో ముందుండాలన్నా....

ఒక రాజ్యం సస్యశ్యామలంగా ఉండాలన్న....

ఒక ప్రాంతం నిరంతరం సంతోషంతో ఫరిడ విల్లాలన్న....

ఒక కుటుంబ సమస్య పరిష్కారం కావాలన్నా.....

జీవితానికి భరోసా అనే బాధ్యత గుర్తు చేయాలన్న....

భారతదేశం గొప్పగా అభివృద్ధి చెందుతుంది అంటే మా తల్లి భరతమాత అని, మేము వారి బిడ్డలం అని, స్త్రీ మూర్తిని ఆదర్శమూర్తిగా మా భారతీయులు గౌరవించడం, ఈ భారత దేశంలో పుట్టిన మాకు స్త్రీలను గౌరవించడం స్త్రీని పూజించటం స్త్రీ దేవతలను ఆరాధించడం మాకు మా పూర్వీకుల నుండి సంక్రమించిన వారసత్వం అని, ఈ మహిళా దినోత్సవ సందర్భంగా గర్విస్తూ...

నేటి మహిళా మణులుకు... ఒక కుటుంబంలో వివిధ హోదాలలో సేవలు అందిస్తున్న అమ్మమ్మగా, నాన్నమ్మగా, అమ్మగా, భార్యగా, అక్కగా, చెల్లిగా, వదినగా, మరదలిగా, పిన్నిగా, మనవరాలిగా, గురువులుగా, ఉపాధ్యాయులుగా, కుటుంబ బాధ్యతలుతో బంధాలు బంధుత్వాలు మోస్తున్న మా స్త్రీ మూర్తులకు, మహిళా మణులకు, ఈ రోజు మాత్రమే కాదని భారత దేశం గర్వించే, గౌరవించే మహిళామణులదే ప్రతి రోజని ఉద్ఘాటిస్తూ...

వివిధ దేశాలలో స్త్రీలు అనేక పోరాటాలు చేసి వారి హక్కులు రాబెట్టుకున్నారని, వారి ఉద్యమాలకు స్ఫూర్తి నిచ్చే రోజు ఇటువంటి రోజు అని, వివిధ దేశాలలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం అనవాయితీ.

కానీ మన దేశంలో మన పూర్వీకులు స్త్రీ యొక్క అస్తిత్వం ఎల్లప్పుడూ ఆదర్శమే అని, ఇతర దేశాలకు స్త్రీ యొక్క శక్తిని చాటి చెప్పిన ఘనత మనది. మన స్వతంత్ర దేశంలో స్త్రీ కి ఒకరోజు కాదనీ, ప్రతి రోజూ స్త్రీమూర్తులదే అని, సంతోషిస్తూ చాటి చెప్పిన మన రాజసం మన పూర్వీకులది అని తెలుపుతూ...

స్త్రీ మూర్తిని ఆదర్శమూర్తిగా ఇంతటి విలువలు విశ్వసనీయతలను కలగలిపిన ఈ భారత దేశంలో నేను మేము భారతీయులుగా జన్మించుటకు మా తల్లి తండ్రికి నన్ను అభివృద్ధి సాధకునిగా వెన్ను తట్టి ప్రోత్సహించి నా వెంట నడిచే నా శ్రీమతి గారికి, ప్రతి నిత్యం నేను ఎదుర్కొనే ఒడిదుడుకులకి బాసటగా నిలిచే నా అక్కకి, ప్రపంచానికి నన్ను తండ్రిగా పరిచయం చేసిన నా పిల్లలకు, సకుటుంబ సపరివార బంధువులకు కృతజ్ఞతలు మరియు ఇంతటి విశిష్ఠమైన రోజున స్త్రీ మాతృ మూర్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ

అభినందనలతో

*శ్రీనివాస్ వీణం*

## ప్రస్తుత వివాహాలు-దుబారా ఖర్చు-విశ్లేషణ

భారతీయ వివాహ వ్యవస్థ కుటుంబ సమైక్యత, దీర్ఘకాలిక నిబద్ధత మరియు సామూహిక బాధ్యతపై బలమైన ప్రాధాన్యతనిస్తుంది, ఇతర దేశాలతో పోలిస్తే భారతీయ వివాహ వ్యవస్థ, లోతైన బంధాలను అభివృద్ధి చేస్తుంది. దురదృష్టవశాత్తు, ఒకప్పుడు సంస్కృతి మరియు నిబద్ధతతో పాతుకుపోయిన పవిత్ర వేడుక అయిన భారతీయ వివాహం, పోలిక, పోటీలకు వేదికగా మారుతోంది. వివాహానికి ముందు, విస్తృతమైన ఫోటో షూట్‌ల నుండి హల్దీ, సంగీత్, కాక్‌టెయిల్ పార్టీలతో మరియు గమ్యస్థాన వేడుకల (destination weddings) వరకు, ప్రతి సంవత్సరం ఎక్కువ అవుతున్నట్లు కనిపిస్తోంది. ఒకప్పుడు కుటుంబ సమావేశంగా వుండేది, ఈ రోజుల్లో ఒక సినిమా నిర్మాణ కార్యక్రమంగా మారింది. ఇది పైత్యానికి పరాకాష్ట ! మనం అడగాల్సిన ప్రశ్న ఏమిటంటే: ఇది చేయడం విలువైనదేనా మరియు ఎంత ఖర్చుతో ?

నేడు భారతదేశంలో వివాహ ఖర్చులు ₹10 లక్షల నుండి ₹10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ. వేదికపై కొన్ని గంటలు, ఒక్కసారి మాత్రమే ధరించే డిజైనర్ దుస్తులు, సినిమాటిక్ వీడియోలు, మరియు వివాహం తర్వాత అరుదుగా మళ్లీ చూడగలిగే వందలాది ఫోటోలు, అన్నీ కలిసి తమ ఆర్థిక స్థోమతని మించిపోతున్నాయి. కొందరు రుణాలు తీసుకుంటారు. కొందరు పదవీ విరమణ కోసం దాచుకున్న డబ్బును రద్దు చేసుకుంటారు. మరికొందరు ఆస్తులను కూడా అమ్మేస్తారు. ఎందుకు ? ఇది రెండు మూడు రోజుల ఆనందం కోసమేనా ? ఇది కేవలం, భయం కోసమే. పోలిక భయం. "బంధువులు ఏమనుకుంటారు ?" అనే భయం. ప్రతిష్ట భయం.

దీనివెనుక నిశ్శబ్ద కారణం, సామాజిక పోలిక. ఒక ధనిక వివాహం ఒక ప్రమాణాన్ని (sets a standard) నిర్దేశిస్తుంది; మరొక వివాహం దానిని అధిగమించడానికి ప్రయత్నిస్తుంది. తల్లిదండ్రులు, తమ పిల్లలను ఈ ఒత్తిడి నుండి రక్షించడానికి బదులుగా, కొన్నిసార్లు, జీవితంలో ఒక్క సారి జరిగే సంఘటనగా భావించి దానిని పెంచుతారు. ప్రతిష్ట, అహం మరియు సామాజిక స్థితి నిశ్శబ్దంగా వివాహం యొక్క నిజమైన ఉద్దేశ్యాన్ని కప్పివేస్తాయి.

అలంకరణ థీమ్‌లు, ప్రముఖ కొరియోగ్రాఫర్లు, విలాసవంతమైన వేదికలు మరియు క్యూరేటెడ్ అతిథి జాబితాల గందరగోళంలో, కాబోయే జంట యొక్క భావోద్వేగ అసంసిద్ధతని, ఎవరూ పట్టించుకోరు. ధనవంతుడు ఇలాంటి ఖర్చులని భరించగలడు. కానీ, మధ్యతరగతి మరియు దిగువ మధ్యతరగతి కుటుంబాలపై దీని ప్రభావం అత్యంత ఆందోళనకరంగా వుంది. వారు భరించలేని అప్పుల ఊబిలోకి నెట్టబడతారు. ఒక జంట ప్రయాణం ప్రారంభం నుండే వుండే ఆర్థిక ఒత్తిడి, నిజ జీవితం ప్రారంభం కావడానికి చాలా కాలం ముందే ఒత్తిడిని సృష్టిస్తుంది. అప్పుతో ప్రారంభమయ్యే వివాహం ఏ అలంకరణ కూడా దాచలేని మానసిక భారాన్ని కలిగి ఉంటుంది.

హాస్యాస్పదంగా, ఇంత గొప్పగా జరిగినప్పటికీ , పెళ్లి చేసుకున్నవాళ్ళు జీవితాంతం కలిసి వుంటారని నమ్మకం, గ్యారంటీ లేదు. వివాహం అయిన కొన్ని నెలల్లోనే విడాకులు కోరుకునే జంటల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈ గ్లామర్ ప్రపంచంలో, అర్థం చేసుకోవడం అనేది ఆశించడం మీదే ఆధారపడి వున్నపుడు, సర్దుకుపోయే తత్వం పరిపక్వతగా కాకుండా, బలహీనతగా చూసినప్పుడు, వివాహ బంధంలో బీటలు రావడం సహజం. వివాహం యొక్క నిజమైన స్తంభాలుగా అవగాహన, ఓర్పు, మరియు సానుభూతిలను, ఈవెంట్ ప్లానర్‌లకు అప్పగించలేము. వివాహం అయిన కొన్ని నెలల్లోనే జంట విడిపోవాలని నిర్ణయించుకుంటే, తల్లిదండ్రులు కూడా వారికి వివాహం మరియు విలువలను అర్థం చేసుకోవడానికి బదులుగా అదే దిశగా మద్దతు ఇస్తారు. ఎవరికీ ఓపిక లేదు.

వివాహం అంటే అసలు అర్థం ఏమిటో తిరిగి నిర్వచించుకోవాల్సిన సమయం ఇది. ఇది వేదిక లైట్ల గురించి కాదు, ఇది ఒక రోజు అతిథులను ఆకట్టుకోవడం గురించి కాదు. వారు వస్తారు, తింటారు, వెళతారు మరియు మరచిపోతారు. వివాహం ఒక ప్రదర్శన కాదు; ఇది ఒక నిబద్ధత. ఒకరికోసం ఒకరు రాజీ పడటం, భాగస్వామ్య బాధ్యతలను అర్థం చేసుకోవడం అనేవి అవసరం. వివాహం అనేది ఇద్దరు వ్యక్తుల మధ్య మరియు రెండు కుటుంబాల మధ్య దశాబ్దాలుగా అవగాహనను నిర్మించడం గురించి గుర్తుచేస్తుంది.

సాంప్రదాయబద్ధంగా, సింపుల్ గా జరిగే పెళ్లిళ్లు అంటే చిన్నచూపు వుండకూడదు. అవి ప్రాధాన్యతల స్పష్టత ఇస్తున్నాయి అని అర్థం. ఒక అర్థవంతమైన ఉద్దేశ్యంతో నిర్వహించే ఆచారం, సామాజిక ఆమోదం కోసం చేసే గొప్ప కార్యక్రమం కంటే ఎక్కువ విలువ వుంటుంది. ఆర్థిక స్థిరత్వాన్ని నిర్మించడానికి, జంట భవిష్యత్తులో పెట్టుబడి పెట్టడానికి లేదా వారి ఆకాంక్షలకు మద్దతు ఇవ్వడానికి ఖర్చు చేసే డబ్బు దీర్ఘకాలిక భద్రతను సృష్టిస్తుంది. వైరల్ వివాహ రీల్ల కంటే, అది చాలా విలువైనది. ఒక సమాజంగా, సరళతను గౌరవించే, ఎగతాళి చేయని, భావోద్వేగ సంసిద్ధతను మరియు సంస్కృతిని మనం అభివృద్ధి చేసుకోవాలి. వివాహం అనేది భాగస్వామ్యం యొక్క ప్రారంభాన్ని గుర్తించాలి. మనం దుబారా నుండి ఓర్పు వైపు, పోలిక నుండి వ్యక్తిత్వానికి దృష్టిని మళ్లించినప్పుడు, వివాహం యొక్క నిజమైన సారాంశాన్ని మనం తిరిగి గ్రహించవచ్చు.

*~ వెంకట్ వాండ్రంగి (వెన్ వాన్ – Campus To Corporate పుస్తక రచయిత)*

# ఆలంబన క్షేత్రం

## నర్సింగ్ రావు కుటుంబానికి సహాయం కోరిన సంఘం





శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని మంగువారితోట సమీపంలో ఉన్న ద్వారకా నగర్ లో నివసిస్తున్న శ్రీ సదాశివుని నర్సింగ్ రావు అలియాస్ శేఖర్ (57) అతిసారం వ్యాధితో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న శిష్టకర్ణ సంఘ నాయకులు, జిల్లా అధ్యక్షులు శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు (వాసు) నర్సింగరావు కుటుంబ సభ్యులైన తల్లి సదాశివుని కుమారి, కోటేశ్వరరావు, లక్ష్మీకాంత్ లను వారి నివాసం లో కలిసి పరామర్శించారు. డయేరియా సోకడంతో ప్రభుత్వ అంబులెన్స్ లోనే రిమ్స్ కి తరలించి చికిత్స అందించే క్రమంలో శ్రీ నర్సింగరావు మృతి చెందాడని కుటుంబ సభ్యులు సంఘ నాయకులకు వివరించారు. సంఘం తరఫున నర్సింగరావు కుటుంబానికి అండగా నిలుస్తామని శ్రీ శ్రీనివాసరావు భరోసానిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని నర్సింగరావు కుటుంబానికి అందించాలని ఆయన కోరారు. స్వతహాగా మెడికల్ షాపులో పనిచేసుకునే నర్సింగరావు మధ్య తరగతి కుటుంబం వారిని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. నరసింగరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో జిల్లా అధ్యక్షులు శ్రీ వాసుతోపాటు సంఘ సభ్యులు శ్రీ రాజ మహంతి శ్రీనివాసరావు, శ్రీ సతీష్ తదితరులు ఉన్నారు.

## మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ చే స్వచ్ఛంద రక్తదాన శిబిరం

27/02/2026 ప్రపంచ ఎన్జీవో దినోత్సవం సందర్భంగా, విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్లో, మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు- త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో, ఎన్.వి.ఎన్ బ్లడ్ బ్యాంకు వారి సౌజన్యంతో, స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఎస్.కే. డిగ్రీ కాలేజీ అమ్మాయిలు రక్తదానం చేయడం కోసం ముందుకు రావడం ఎంతో సంతోషకరం. ఈ సందర్భంగా, మదర్ తెరిసా సేవా సంఘం *ఈరోజు ఎన్జీవో దినోత్సవం* సందర్భంగా, ఈ కార్యక్రమానికి అతిథి & సన్మాన గ్రహీత అయిన- జర్జాపుపేట గ్రామానికి చెందిన సాధన యువజన సంఘం అధ్యక్షులు, పాన్ ఇండియా అవార్డు గ్రహీత, రక్తదాత అయిన పోలుబోతు దుర్గాప్రసాద్ గారిని మరియు మాతృభూమి సేవా సంఘం అధ్యక్షులు- ఇప్పలవలస గోపి గారిని, మరియు ఈ కార్యక్రమానికి సహకరించిన ఎస్.కే డిగ్రీ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ & ఎన్.సి.సి ప్రోగ్రాం ఆఫీసర్లు అయిన సన్యాసినాయుడు గారిని, విష్ణు గారిని కూడా సంఘం గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం గారి చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది.









## డా. కనకరాజు అరికతోట విరాళాలు



1) హయాతినగరం, శ్రీకాకుళం లోని మహాత్మా జ్యోతిబా పూలే ఏపీబీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ గర్ల్స్ లో చదువుతున్న 30 విద్యార్థులకు కూర్మన్న - పోలమ్మాయి ఛారిటబుల్ ఫండ్ నుంచి పదో తరగతి పరీక్షా సామగ్రిని నైరా ఏజీ కళాశాల రిటైయర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ అరికతోట కనకరాజు అందించారు. ఈ సామగ్రిలో ప్యాడ్, స్కేల్, పెన్, పెన్సిల్, రబ్బరు, మెండర్ ఉన్నాయి. ప్రిన్సిపాల్ సంధ్య, ఉపాధ్యయులు కవిత, కనకరాజు స్నేహితుడు కుప్పిలి కృష్ణమూర్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. బుక్ అన్ అపోయింట్మెంట్: 98 566666 89.



2) శ్రీకాకుళం కళాకారుల సమాఖ్యకు డాక్టర్ ఆరికతోట కనకరాజు, ఉమా దంపతులు 5 వేలు విరాళం అందించారు. వృద్ధ కళాకారులకు పింఛను పంపిణీ చేసేందుకు శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్యకు శ్రీకాకుళం కూర్మన్న మరియు పోలమ్మాయి స్వచ్ఛంద సంస్థ నుంచి ఈ విరాళాన్ని అందజేశారు. నాటికలు, మోనోయాక్షన్, భరతనాట్యం, వయోలిన్, తబలా, పాటలు, బుర్రకథ, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఇప్పటి వరకు ఎలాంటి బ్రేక్ లేకుండా 351 ఎపిసోడ్లు పూర్తయ్యాయి. కొత్త కళాకారులను ప్రోత్సహించేందుకు సమాఖ్య ఎప్పటికీ సహకరిస్తూ ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ నెల 15న బాపూజీ కళామందిర్ వేదికగా సిక్కోలు సాహితీ సంబరాలు నిర్వహించేందుకు రూ. 5 వేలు చెల్లించారు.



3) శ్రీకాకుళంలోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో చదువుతున్న 73 మంది విద్యార్థులకు రూ. 5వేలు విలువైన పరీక్షా సామగ్రిని అందజేశారు. ఏజీసీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఆరికతోట కనకరాజు కూర్మన్నారు -పోలమ్మె ఛారిటబుల్ ఫండ్ నుంచి పరీక్షా సామగ్రిని అందజేశారు ఈ సామగ్రిలో అట్ట, స్కేల్, పెన్, పెన్సిల్, రబ్బరు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీరామనాదం, సుబ్రహ్మణ్యం, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంచి మార్కులు సాధించి, ఉన్నత పాఠశాలకు 100% ఉత్తీర్ణత తేవాలని అన్నారు.



4) శ్రీకాకుళం ఐఐటి నారాయణ లో చదువుతున్న సాది సాయి గౌతమ్ కు ఇంటర్ సెకండియర్ ట్యూషన్ ఫీజు కోసం శ్రీ కనకరాజు ఉమా కూర్మన్న పోలయమ్మ చారిటబుల్ ట్రస్ నుంచి ఎనిమిది వేలు రూపాయలు చెల్లించారు.

అతను చాలా తెలివైన విద్యార్థి అని, ఇంటర్ ఫస్టియర్ లో 98.5% సాధించి ఐఐటి పరీక్షకు హాజరై మెయిన్ పరీక్షలు 97.5% సాధించాడు. అతను ఉజ్వల భవిష్యత్తు కలిగినవాడిని జీవితంలో అతను విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని శ్రీ ప్రొఫెసర్ కనకరాజు తెలిపారు.

5) శ్రీకాకుళం బాపూజీ కళా మందిర్‌లో ఏప్రిల్‌లో నాటక పోటీలు నిర్వహించినందుకు శ్రీ ముత్యాలమ్మ కళాపరిషత్, శ్రీకాకుళంకు రూ. 2000/_ చెల్లించారు. కళాపరిషత్ కార్యదర్శి కేసిరెడ్డి రాజేశ్వరికి నగదు చెల్లించారు. దాత. డాక్టర్ అరికతోట కనకరాజు, శ్రీకాకుళం.

# ఆలంబన క్షేత్రం

## డాక్టర్ శ్రీనివాస పట్నాయక్ చే పేదలకు వస్త్ర వితరణ




పాత శ్రీకాకుళంలో డాక్టర్ శ్రీనివాస పట్నాయక్ ఛారిటీస్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస పట్నాయక్ మాట్లాడుతూ సమాజంలో అందరం సేవాభావంతో ఉండి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బగ్గం రాధ, రమాదేవి, పోలుమహంతి ఉమామహేశ్వరరావు, డాక్టర్ వినీలబ్బాయి పట్నాయక్, కరకవలస సురేష్, తేజ అశ్విని, కర్నేని హరిబాబు తదితరులు పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా పేదలకు వస్త్ర వితరణ, ఆర్థిక సహాయం అందించారు.

## శ్రీ భాసురి వెంకటరావు (లేట్) సేవా సంఘం ద్వారా కుటుంబానికి సహాయం



విశాఖపట్నం కొమ్మాది గ్రామమునకు చెందిన నిరుపేద కుటుంబమునకు చెందిన శ్రీ యువతేజ, 25 సం. ల అబ్బాయి ఉదర సంబంధిత వ్యాధితో చాలా అపస్మారక స్థితిలో బాధపడుతూ చాలా ఆర్థిక ఇబ్బందితో ఉన్న ఆ నిరుపేద కుటుంబం కనీసం వైద్య ఖర్చులు కూడా లేకపోవడంతో సేవా సంఘం గ్రూప్ ను ఆశ్రయించి సహాయం కోరగా మా నాన్నగారు అయిన శ్రీ భాసురి వెంకటరావు (లేట్) సేవా సంఘం ద్వారా దాతల సహాయం కోరగా చాలా మంది దాతలు వెంటనే స్పందించి ఎవరికికి తోచిన సహాయం వారు అందించిన రు. 18,000.00 లు ఆ అబ్బాయి తల్లికి స్వయానా నేను వెళ్ళి అందజేసియున్నాను. ఆమె దాతలందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు మరియు ధన్యవాదములు తెలిపారు. నా ఇన్స్పిరేషన్, నేను చేసే ప్రతి సేవా కార్యక్రమానికి ఎప్పుడూ నన్ను అభినందిస్తూ ప్రోత్సహిస్తున్న నా సోదర సమానులు నిన్ననే అందరిని విడిచి స్వర్గ లోకానికి వెళ్ళిన కీర్తి శేషులు అయిన శ్రీ బద్రిమహంతి వెంకటరావు గారికి ఈ సేవా కార్యక్రమాన్ని అంకితం చేస్తున్నాను.

*- భాసురి శ్రీనివాస రావు*

## గాజువాక శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ చే నిత్యావసర వస్తువులు వితరణ




గాజువాక శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ Reg 354/99 వారి ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా, మన గాజువాక శిష్టకరణ కుటుంబాలలో అవసరమగు 15 కుటుంబాలకు

నిత్యావసర వస్తువులుగా 26కేజీ బియ్యం (బ్రాండెడ్), పంచదార కేజీ, ఆయిల్ ప్యాకెట్, చింతపండు 1/2 కేజీ, కందిపప్పు కేజీ, సాల్ట్ ప్యాకెట్ మరియు చీర (విలువైంది) ప్రతీ ఒక్కరికి అందించడమైనది.

సంఘ కమిటీ మెంబర్ల ఆర్థిక సహాయంతో ఈ చిరు సహకారం వారికి అందించబడినది. కీ.శే. డబ్బీరు నారాయణ రావు గారు జ్ఞాపకార్థం చీరలు పంపిణీ కూడా చేసినారు.

సుమారు 50 మంది శిష్టకరణ కుటుంబ సభ్యులతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేడు మన సంఘము వారు. అప్పటి పెద్దలు చేసిన సంఘ సేవలను చర్చిస్తూ వారు వేసిన బాటలో నడుస్తూ గత 8 నెలలు కాలం లో

Event no-1 గా 22,000 రూ, (వైద్య సహాయం) ను

Event no -2 గా 10,000 రూ, (విద్యా సహాయం) ను

Event no - 3 గా 15,000 రూ. (వైద్య సహాయం) ను అందించారు.

Event no - 4 గా నేడు 30,000 రూ. ఖర్చు తో 15 మంది శిష్టకరణ కుటుంబ సభ్యులు కు నిత్యావసర వస్తువులును బీసీ రోడ్, గాజువాక లో అందించడం జరిగింది.

ఒక సామాజిక గణన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది; ఈ కార్యక్రమం కింద, గాజువాకలోని సుమారు 650 శిష్టకరణ కుటుంబాలను సందర్శించి, వారి క్షేమ సమాచారాలను తెలుసుకోవడంతో పాటు వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు, ఒక క్రమబద్ధమైన ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నాము.

1300 మంది తో నవంబర్ లో గ్రాండ్ పిక్నిక్ ని నిర్వహించాము.

72 మంది ఉత్తమ విద్యార్థులకు, ప్రతిభ గల విద్యార్థుల కు అవార్డులు, బహుమతులు అందజేసాము.

గాజువాక సంఘ పరిధిలో లో మరణించిన వ్యక్తి యొక్క ప్రతీ శిష్ట కరణ కుటుంబమునకు పరామర్శించి, అంతిమ యాత్ర లో పాల్గొనడం జరుగుతుంది .

BC-D సర్టిఫికెట్ లకై ఒక డ్రైవ్ ని పెట్టగా 150 మంది వరకు కావలసిన వారు పాల్గొనడం జరిగింది.

జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి సంఘాలు తో మరియు నాయకులతోను ఐకమత్య బాట లో OBC సాధన కై గాజువాక నుండి కూడా నేను సైతం అంటూ అడుగులు పడుతున్నాయి.

భవిష్యత్తు లో మరిన్ని సాహసోపేత నిర్ణయాలుతో, ఉత్తమ సేవలు తో గాజువాక శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ ముందుకు సాగుతుందని అందరికి తెలియజేసుకుంటూ..

ఇట్లు

*L. V. రమణ మూర్తి - ఉమా (ప్రెసిడెంట్)*

*డబ్బీరు హరి కుమార్ (సెక్రటరీ)*

*గర్భం జయ లక్ష్మి (ట్రెజరర్)*

*& సంపూర్ణ కార్యవర్గం.*

*గాజువాక శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ REG 354/99*

# ఆలంబన క్షేత్రం

## శిష్టకరణ సామాజిక భవనం కు ఫ్యాన్ ల విరాళం

శ్రీకాకుళం పట్టణం లోని శిష్టకరణ సామాజిక భవనం ఆఫీస్ రూం నందు కిటికీ ఎగ్జాస్ట్ ఫ్యాన్ ను మరియు సీలింగ్ ఫ్యాన్ సమకూర్చుటకు శ్రీ దుర్గు మహంతి రామారావు, సీనియర్ జర్నలిస్టు గారిని కోరగా తక్షణం స్పందించి వారి తల్లిదండ్రులు కీ.శే. దుర్గుమహంతి శ్రీనివాసరావు - హేమలత దంపతుల జ్ఞాపకార్ధం రూ. 15000/- లు విరాళం గా శ్రీ కుప్పిలి కృష్ణ మూర్తి ద్వారా అందజేసినందులకు వారికి వారి కుటుంబ సభ్యులకు మరియు కుప్పిలి కృష్ణమూర్తి గారికి సంఘం తరపున కృతజ్ఞతలు. తెలియజేస్తున్నాము.. ఇట్లు అధ్యక్షులు మరియు సంఘ సభ్యులు.



**Free Medicines by courier for 100 days**

SOLEN PHARMACEUTICALS

*Enriching lives......*

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor's approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

**CONTACT: 8074800939**

## శిష్టకరణం లిఫ్టింగ్ హాండ్స్ ఈవెంట్ - 22 ప్రకటన



శ్రీనివాసనగర్, బర్మా క్యాంప్, కంచరపాలెం, విశాఖపట్నంలో, 74 సంవత్సరాల వయసుగల శ్రీ బగ్గాం శివశంకర్ మరియు శ్రీమతి శకుంతల అద్దె ఇంట్లో నివాసం ఉంటూ, శ్రీ శివశంకర్ టైలరింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అతనికి గవర్నమెంట్ ఇచ్చే ఓల్డ్ ఏజ్ పెన్షన్ మాత్రమే ఆదాయం కలదు. ఈ తరుణంలో 2021లో శ్రీ శివ శంకర్ కి హార్ట్ బైపాస్ సర్జరీ చేసుకొని ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతూ జీవితాన్ని నెట్టుకొస్తున్నారు.

కుమార్తె వివాహం తర్వాత కాకినాడలో నివాసం ఉంటున్నారు. ఆమె అడ్మిన్ శ్రీమతి సంజుక్త ని కాకినాడలో కలిసి, ఆమె తల్లిదండ్రులు అయిన శివశంకర్ శకుంతలలకు శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్ తరపున టైలరింగ్ కి కావలసిన మెటీరియల్ మరియు ప్రతినెల ఇద్దరికీ కలిపి మందులు 2500/- రూపాయలు అవుతున్న తరుణంలో, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు, కనుక తగిన ఆర్థిక సహాయం చేయమని కోరడమైనది. వెంటనే అక్కడ నుండే అడ్మిన్ శ్రీమతి సంజుక్త ఫోన్లో మాట్లాడి, అడ్మిన్స్ చర్చించుకున్న తర్వాత వారికి తగిన ఆర్థిక సహాయం మన లిఫ్టింగ్ హ్యాండ్ తరపునుంచి సహాయం చేయడానికి నిర్ణయించడం జరిగింది. కనుక ఎప్పటిలాగే గ్రూపులో ఉన్న సభ్యులందరూ కూడా బగ్గాం శివశంకర్- శకుంతలలకు వారి యొక్క ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు కూడా స్పందించవలసిందిగా కోరుకుంటున్నాం. ఎప్పటిలాగే అమౌంట్ ను శ్రీమతి సంజుక్త పంపించవలెను.

*ఇట్లు- అడ్మిన్స్.*

***Phone pay no 9848472818***

## ఇంటిగ్రేటెడ్ మానసిక వికలాంగుల పిల్లల ఆశ్రమం కు నిత్యావసర సరుకుల వితరణ



15/3/26/ అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో గల ఇంటిగ్రేటెడ్ మానసిక వికలాంగుల పిల్లల ఆశ్రమం మరియు పారశాల నిర్వాహకులు PST పట్నాయక్ గారి నేతృత్వంలో పిల్లలు ఆకలి తీర్చడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగంగా అనకాపల్లి జిల్లా సంఘం అధ్యక్షులు అలక రాజు మరియు విశాఖపట్నం సంఘం క్రియాశీలక సభ్యులు డొంకాడ నీలకంఠ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో ప్రతి నెల VTC హెల్పింగ్ హాండ్స్, పడాల సతీష్ మరియు మాతృభూమి సేవా సంఘం కలిపి 10 బస్తాలు బియ్యం, రెండు ఆయిల్ డబ్బాలు, 15kg లు కందిపప్పు ఇవ్వడం జరుగుతుంది. ప్రతి నెలా ఈ సహాయం కొనసాగుతుంది. కార్యక్రమంలో ఇరు సంఘాల సభ్యులు, నీలకంఠ ప్రసాద్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## కీ. శే, బద్రిమహంతి కి లేఖ నివాళి




ఆడమ్స్ స్కూల్ నిర్వహకులు - చోడవరం. (పేద విద్యార్థులకు ఉచిత విద్య),

అమృత హాస్పిటల్ నిర్వాహకులు -సబ్బవరం (పేదల సంజీవిని ),

సైకాలజిస్ట్, న్యాయవాది (హై కోర్ట్) విద్యతోపాటు పలు P.hd లు అలవోకగా చేసిన నిత్య విద్యార్థి,

మెగా బ్లడ్ బ్యాంకులు నిర్వహించిన రక్తదాత.... ఆరోగ్య ప్రదాత,

సంస్కార భారతి మరియు భారత వికాస పరిషత్ లలో ప్రముఖులు,

రోటరీ అండ్ లైన్స్ క్లబ్ లో ఏనాటి నుండో సేవలందిస్తున్న సేవకుడు,

లిఫ్టింగ్ హాండ్స్ లాంటి సేవా సంస్థలకు మార్గదర్శి,

ఆంధ్ర మరియు గీతం వంటి యూనివర్సిటీ లలో career development Counsellor గా భవిష్యత్తు తరాల విద్యార్థులకు ఎన్నో సలహాలు, సూచనలు అందించి మార్గదర్శిగా నిలిచిన మహానుభావుడు..

నేడు రాష్ట్ర శిష్టకరణ సంఘాలుగా కొనసాగుతున్న అన్ని వర్గాల సంఘాలలో కీలక పదవులు చేపట్టడమే కాకుండా అందరితో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించే ఘనత ఆయనది మాత్రమే...

శత్రువునెరగని సంఘజీవి, అజాతశత్రువు.

ఆయన ఎంచుకున్న ప్రతి రంగంలోని కూడా ఆయన మాస్టర్ గానే ఎదిగే ఘనత ఆయనకు మాత్రమే సొంతం.

మాస్టర్ గా మన జాతి పేరుని సార్థకత పరిచిన మహోన్నత వ్యక్తి బద్రిమహంతి వెంకటరావు మాస్టారు. పెద్దాయన ఆశయాలను శిష్టకరణ ఐక్యత తో నిజం చేయాలి.

## శ్రీమతి ప్రశాంతి పట్నాయక్ ముఖ్య అతిథిగా సైన్స్ డే ఎగ్జిబిషన్

1వ వార్డు కొండపేట లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా రామకృష్ణ హై స్కూల్ నందు సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం మహిళా అధ్యక్షురాలు (YSRCP భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు) శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. అనంతరం ఆమె ప్రఖ్యాత భౌతిక శాస్త్ర వేత్త సర్ సివీ రామన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. స్కూల్ విద్యార్థులు 100 కి పైగా ఏర్పాటు చేసిన పలు రకాల సైన్స్ ప్రాజెక్టులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో శ్రీమతి ప్రశాంతి పట్నాయక్ మాట్లాడుతూ, 1928 సంవత్సరంలో సి.వి రామన్ "రామన్ ఎఫెక్ట్" కనుగొన్నందుకు గుర్తుగా ఫిబ్రవరి 28 నా భారతదేశం లో ప్రతీ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారు అని అన్నారు.









## మదర్ తెరిసా సేవా సంఘం ద్వారా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్లో, మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు - త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సంఘం ద్వారా సమాజానికి ఉపయోగపడే సామాజిక కార్యకర్తలు డి.హైమావతి D/O.డి.శ్రీరాములు,& ఎం.పి.పద్మలత W/O. లేట్ ఎం.పి.చిన్నికృష్ణ లను సంఘం గౌరవ అధ్యక్షులు-త్యాడ వేణుగోపాలం గారి చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సంఘం అధ్యక్షులు ప్రసాద్ పట్నాయక్ మాట్లాడుతూ, ఈరోజు మహిళలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంకేతిక, సాంస్కృతిక విజయాలను వేడుక చేసుకునే రోజు మరియు స్త్రీల యొక్క హక్కులను అవగాహన కల్పించడం కోసం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ టీచర్స్ శ్రావణి, శిరీష మరియు పిల్లల యొక్క మాతృమూర్తులు, మరియు సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## బద్రి మహంతి వెంకటరావు మాస్టారు గారికి నివాళులు

నిశీది వీధులకు పయనమైన బంధుప్రీతి సేవధురందురులు కీ శే బద్రిమహంతి వెంకటరావు మాస్టర్ గారు.... మొన్నటి రోజు మనం, నిన్నటి రోజు మీరు, ఈరోజున మాకు మీ మధుర జ్ఞాపకాలు .... మనిషి తయారు చేసిన వస్తువుకి గ్యారెంటీ ఉంటుంది కానీ దేవుడు సృష్టించిన మనిషికి లేదు ఏ గ్యారెంటీ .... కాదంటార...???? నీవు ఉన్నప్పుడే ఏం చేస్తావో చెయ్..... నువ్వు, నువ్వే లేకుంటే చేయడానికి ఏమీ ఉండదు అనడానికి నిదర్శనం వెంకట్రావు గారి సేవ సంకల్ప కృషి, అదే మాకు స్ఫూర్తి, కొండంత బలం ... అని ఉద్ఘాటిస్తూ....

అనకాపల్లిజిల్లా, చోడవరం గ్రామ ముద్దుబిడ్డ, కుల బంధువు నిన్నటి రోజున నేలవొరిగిన ధృవతార అని తెలిసి అనేక హృదయాలు ద్రవించిన విషయం మాకు మీకు విధితమే. అశేష బంధుజన సమూహంతో, కుటుంబ సభ్యుల మరియు బంధుమిత్రుల స్నేహితుల ఆర్తనాధాలు మధ్య రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షులు అక్కుమహంతి రాజా, గౌరీ శంకర్ వారి సంపూర్ణ కార్యవర్గ సహాయ సహకారాల ఆధ్వర్యంలో వారి నివాస గృహం వద్ద నిన్నటి నుండి గురువర్యులు వారి పార్ధీవ దేహాన్ని సందర్శకుల దర్శనార్ధం తిలకించి ది 4/3/26 న ఉదయం 11.00 గం.. లకు దహన సంస్కారాలు కొరకు ఊరేగింపుగా గ్రామ పురవీధులలో అశేష బంధుజన సమూహంతో కుటుంబ సభ్యుల మరియు బంధుమిత్రుల కార్యవర్గ,సేవకుల సహకారంతో వాహనాల ర్యాలీలు ద్వార ఉత్సవ కార్యక్రమం తలచే విధంగా మాష్టారు వారి పార్ధీవ దేహాన్ని చివరి సారిగా కడచేరే వారి రూపాన్ని ప్రజలు చూసి ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో భాదను దిగమింగుతూ

దేవున్ని తక్కువ చేసి మా దేవుడు అవసరం నీకేం ఉందయ్యా అని బంధువులు బీకర హాహాకారాలతో కన్నీటి వీడ్కోలు పలికి రుద్రభూమి వద్ద వారి పార్ధీవ దేహాన్నికి అంతిమ సంస్కారాలు చేయడం జరిగింది

ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సంఘాల నాయకులు హాజరై, ఘన నివాళి అర్పించి,శోకతప్త హృదయంతో గోవింద నామస్మరణలతో, ప్రత్యక్షంగా మాష్టారు వారి పాడి మోసి వారి ఋణం తీర్చుకునే అవకాశం కోసం అశేష బంధుజనులు ఆధ్యంతం వేల మంది సంఘీభావం తెలపడం వారి మానవీయ విలువలు విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనంగా మారిన మన బంధువు చిరస్మరణీయులు అని గర్విస్తూ వెంకట్రావు మాస్టారు గారి విలువలతో కూడిన సామాజిక సేవలను సంఘంలో మీ శిష్యులుగా కొనసాగిస్తామని హమీ ఇస్తూ మీరు మాతో భౌతికంగా లేనప్పటికీ మీ ఆశయాలు మాలో ఎన్నటికి సజీవంగా ఉన్నాయని ఉంటాయని గుర్తు చేసుకుంటూ మీ శిష్యులుగా గర్విస్తున్నాం

"జోహార్ కీ శే వెంకట్రావు గారు జోహార్"

*శిష్యబృందం*
*అక్కుమాహంతి రాజా*
*అధ్యక్ష మరియు కార్యవర్గ సభ్యులు*
*ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ట కరణం సంక్షేమ సంఘం*
*రిజిస్టర్డ్ 275/2025*



## విజయవంతమైన విజయనగరం 'శిష్టకరణ ఉచిత వివాహ పరిచయ వేదిక' కార్యక్రమం

01/03/2026 న 'శిష్టకరణ ఉచిత వివాహ పరిచయ వేదిక' కార్యక్రమం, విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం ఉపాధ్యక్షులు, మరియు గురుమూర్తి-గంగాపార్వతి వివాహ పరిచయ వేదిక అధ్యక్షులు అయిన శ్రీ బగ్గాం రామజోగారావు ఆధ్వర్యంలో, విజయనగరం పట్టణంలో కె.ఎల్. పురం రోడ్డులో ఉన్న 'యూత్ హాస్టల్ లో' విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 'శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా, విశాఖపట్నం జిల్లాల' నుంచి సుమారు 100 మంది అబ్బాయిలు & అమ్మాయిలు యొక్క తల్లిదండ్రులు రావడం జరిగింది. 'ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు - శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్, కుప్పిలి సత్యారావు పట్నాయక్' తదితరులు పాల్గొన్నారు.







# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## చంద్రమౌళికి విజయనగర శిష్టకరణ సన్మానం

కేంద్ర ప్రభుత్వం వారిచే ఏపి హైకోర్టు కౌన్సిల్ సభ్యుడు పట్నాయకుని చంద్రమౌళి గారిని సన్మానించిన విజయనగర శిష్టకరణ బంధువులు మరియు న్యాయ వాదులు. వేదిక పై శ్రీ జ్.వ్.ఏస్. ప్రసాద్ ఫణీంద్ర, మురళీ భగవాన్.






## శిష్టకరణ సామాజిక వర్గాన్ని ఆదుకోవాలి - కేంద్రమంత్రి కి వినతి

ఉద్యోగ, ఉపాధి ఆర్థిక రంగాల్లో వెనుకబడిన శిష్టకరణాలను ఆదుకోవాలని టిడిపి శిష్టకరణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, ఏపీ శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్కుమహంతి రాజా కేంద్ర విమానాయనశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కువిజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల రెండు రోజుల పర్యటనకు ఆదివారం విచ్చేసిన ఆయన కిడ్నీ తదితర సమస్యలల్లో ఉన్న కొన్ని శిష్టకరణ కుటుంబాలను పలకరించారు. అనంతరం

శ్రీకాకుళం లో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ను కలిసి శిష్టకరణాల దయనీయ స్థితిగతులను వివరిం చారు. ముఖ్యం గా కేంద్ర బీసీ జాబితాలో శిష్ట కరణ సామాజిక వర్గాన్నిచేర్పించడం లో ప్రయ త్నాన్నిముమ్మ రం చెయ్యాలని,సామాజిక భవన నిర్మాణాలకు,స్థలాలు-నిధులు కేటాయించ డంలో, ఆర్థిక చేయుత నిమిత్తంసంక్షేమ పథకాలుసంపూర్ణంగా చేరడం కోసం శిష్టకరణ కార్పొరేషన్ కు చైర్మన్, డైరెక్టర్ లను నియమించడం లో కృషి చెయ్యాలని కోరారు.సోమవారం దివంగత ప్రజా నేత కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

అనంతరం ఆయన అరసవల్లి లో గల మాజీ టీడీపీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవిఇంటికి చేరుకునిఆమె భర్త మృతి కారణంగా ఆమెకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇదే సమయంలోఅక్కడకు చేరుకున్న మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ తో కూడా





ముచ్చటిస్తూ టిడిపి ప్రభుత్వ ప్రగతిని, ఒకనాటి నాయకుల కృషిని గుర్తుచేసుకున్నారు. శిష్టకరణ సాధికార సమితి

రాష్ట్ర నాయకులు మానా పురం గౌరీశ్వర రావు సదాశివుని వెంకటేశ్వర రావు, మునగవలస రవీంద్రబాబు, కుప్పిలి వెంక ట రమణమూర్తి, కరకవలస ప్రహ్లాదరావు, ఎస్విడి మురళి, ఆర్వీన్శర్మ, పెదపెంకి శ్రీరామ్ కుమార్, బలివాడ గోవిందరావు, డబ్బీరు వెంకట రావు, బెహరానాగేశ్వర రావు తదితరులు వీరితోపాటు ఉన్నారు.

## జడుపూడి స్టేషన్‌లో హాల్ట్ కు తక్షణ స్పందన

20/3/36న మందస రైల్వే స్టేషన్‌లో జరిగిన రైలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర మంత్రి శ్రీ కింజరపు రామ్ మోహన్ నాయుడు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా, బెర్హంపూర్–విశాఖపట్నం మార్గంలోని ప్యాసింజర్ రైళ్లకు జడుపూడి రైల్వే స్టేషన్‌లో హాల్ట్ కల్పించాలని కోరుతూ మేము ఒక వినతిపత్రాన్ని సమర్పించాము.




గౌరవనీయ మంత్రి గారు వెంటనే స్పందించి, డి.ఆర్.ఎం (డివిజనల్ రైల్వే మేనేజర్)తో మాట్లాడి, ప్యాసింజర్ రైళ్లకు జడుపూడి స్టేషన్‌లో హాల్ట్ కల్పించాలని ఆదేశించారు. ఈ అభ్యర్థనకు డి.ఆర్.ఎం సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో నాతో పాటు, ఏ.ఎం.సి ఛైర్మన్ మణిచంద్ర ప్రకాష్, జెడ్.ఆర్.యు.సి.సి సభ్యుడు శ్రీనివాస్ రౌలో, మా యువ నాయకుడు కృష్ణ, మరియు ఇతరులు కూడా పాల్గొన్నారు.

*-సంతోష్ కుమార్ పట్నాయక్, రాష్ట్ర టి.డి.పి యువ మీడియా కోఆర్డినేటర్*

## OBC కోసం ఐక్యతకు గాజువాక సంఘం సిద్ధం

గాజువాక శిష్టకరణ సంఘం Reg 354/99 వారు OBC సాధన పోరు కై జాతి ఏక నినాదం, ఐక్య నినాదం తో సమైక్య బాటలో ముందుకు వెళ్లేందుకు జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి శిష్టకరణ సంఘ అందరి పెద్దలుతో పయనానికి మేము సైతం సిద్ధం అంటూ నినాదం తో ఈ మార్చి నెలలో వేసిన ముందడుగులు .

ఐకమత్యమే మహాబలం. అది మనలో ఉంటేనే OBC ని సాధించగలం.



# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## ఆదర్శమూర్తికి ఘననివాళి








శిష్టకరణ సీనియర్ నాయకులు, రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, ఉమ్మడి విశాఖ జిల్లాలో ఆడమ్స్ విద్యాసంస్థల ద్వారా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన కీర్తిశేషులు శ్రీ బద్రి మహంతి వెంకటరావు మాస్టారు గారి సంస్మరణ కార్యక్రమం (పెద్దకర్మ) చోడవరం లోని ఆయన స్వగృహం నందు అశేష అభిమానుల మధ్య జరిగింది.మాస్టారు లేని లోటు తీర్చలేనిదని,ఆయన జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ప్రతి ఒక్కరు శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక చోడవరం శాసనసభ్యులు శ్రీ కేఎస్ఎన్ రాజు ప్రసంగిస్తూ..."చోడవరం పట్టణంలో ఎంతోమంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించిన విద్యాదాత అని,అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారిని,రాజకీయంగా తనకు మంచి సలహాలు ఇచ్చిన హితులు వెంకటరావు మాస్టారు అని,వారు ఇప్పుడు మన మధ్య లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు."

ఆదికవి నన్నయ్యవిశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్స్ లర్ శ్రీ ముర్రు ముత్యాల నాయుడు ప్రసంగిస్తూ.."వెంకట్రావు మాస్టారు బహుముఖ ప్రజ్ఞాశాలి అని,అటువంటి వ్యక్తి దూరం అవడం విచారకరమని పేర్కొన్నారు."

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అక్కుమహంతి నాగేశ్వరరావు(రాజా) గారు ప్రసంగిస్తూ..."వెంకటరావు మాస్టారు ఆశీస్సులతో రాష్ట్ర సంఘ ఎన్నికల్లో తాను విజయం సాధించానని, నూతన రాష్ట్ర సంఘం కార్యవర్గం ఏర్పడిన తర్వాత వెంకట్రావు మాస్టారు సంఘం యొక్క అభివృద్ధికి,భవిష్యత్ తరానికి సంఘం పనిచేయవలసిన విధి విధానాలను రూపకల్పన చేయడంలో ప్రధాన పాత్ర పోషించారని,అనుక్షణం తమలాంటి యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ ఈరోజు దేశంలోనే పటిష్టమైన రాష్ట్ర శిష్టకరణం సంఘాన్ని నిర్మించడంలో మాస్టారు పాత్రని మరువలేవని తెలిపారు". రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మానాపురం గౌరీ శంకర్ గారు మాట్లాడుతూ..."అనుక్షణం శిష్టకరణ కుల అభివృద్ధిని ఆకాంక్షించిన,యువతరాన్ని ప్రోత్సహించిన వెంకట్రావు మాస్టారు చిరస్మరణీయులని పేర్కొన్నారు".

చోడవరం చక్కెర కర్మాగారం మాజీ చైర్మన్ శ్రీ గునూరు మల్లు నాయుడు గారు ప్రసంగిస్తూ.."వెంకటరావు మాస్టారు గారు తనకు మంచి ఆప్తులని,చోడవరం లో జరిగే ప్రతి సేవా కార్యక్రమంలో ఆయన యొక్క కృషి మరువలేనిదని పేర్కొన్నారు"

"డబ్బీరు సత్య ప్రసాద్(ఆర్క్ ప్రసాద్)గారు - శ్రీ బద్రి మహంతి వెంకట్రావు మాస్టారు గారు కృష్ణార్జునల్లాగా ప్రతి సేవా కార్యక్రమాలకు,శిష్టకరణ జాతి గుర్తింపునకు విశేష కృషి చేశారని...

నేడు వెంకట్రావు మాస్టారు లేని లోటు సత్యప్రసాద్ గారికి తీర్చలేనిదని సంస్మరణ సభకు హాజరైన వక్తల అందరూ పేర్కొన్నారు".అనంతరం ఆర్క్ కార్యాలయంలో శ్రీ బద్రి మహంతి వెంకట్రావు మాస్టారు గారికి సంఘీభావ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిష్టకరణం సంఘం,వివిధ జిల్లా శిష్టకరణ కార్యవర్గ సభ్యులు,శిష్ట కరణ కులాభిమానులు పాల్గొని,శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.

## త్యాడ సేవలకు సన్మానం



విజయనగరం పట్టణంలో కే.ఎల్ పురం రోడ్డులో యూత్ హాస్టల్ లో, రెండు తెలుగు రాష్ట్రాల్లో రాష్ట్రవ్యాప్తంగా సామాజిక సేవలు అందిస్తున్న సంస్థ మాతృభూమి సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా, ఉత్తరాంధ్ర జిల్లాలలో సమాజానికి ఎన్నో సేవలు అందిస్తున్న ముఖ్యమైన స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులను మాతృభూమి సేవా సంఘం ఫౌండర్- శ్రీ ఇప్పలవలస గోపి ఆధ్వర్యంలో, విజయనగరం జిల్లా పౌర వేదిక సంఘం అధ్యక్షులు- భీశెట్టి బాబ్జి మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ సంస్థ ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాలోని రక్తదాన శిబిరాలు, పేదలకు వివిధ రకాల సేవలు అనగా అనారోగ్య సమస్య ఉన్నవాళ్లకి ఆర్థిక సహాయం, గిరిజనులకు దుప్పట్ల పంపిణీ, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, మెడికల్ క్యాంపులు, ఐ క్యాంపులు, పర్యావరణం పరిరక్షించడంలో భాగంగా మట్టి వినాయకుడి ప్రతిమలు పంపిణీ, పేదలకు సంక్రాంతి సందర్భంగా నిత్యవసర వస్తువులు పంపిణీ, వేసవికాలంలో చలివేంద్రాలు, పదవ తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన పేద విద్యార్థులకు నగదు & మేమెంటో తో సన్మానం, గ్రంథాలయాల అభివృద్ధి గురించి జిల్లాలో వివిధ గ్రంథాలయాలకు వివిధ రకాల పోటీ పరీక్షల పుస్తకాలు పంపిణీ, వివిధ ప్రముఖుల ను సన్మానించినందుకు, వృద్ధులకు అనాథలకు అన్నదానం కార్యక్రమాలు వంటివి కార్యక్రమాలు చేస్తున్నందుకు గుర్తింపుగా, మదర్ తెరిసా సేవా సంఘం ఫౌండర్ & అధ్యక్షులు శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్, ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మానం జరగడంలో ముఖ్య భూమిక వహించిన సేవా సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్ తెలిపారు

## విజయనగరం సంఘం ఉగాది పురస్కారాలు అందుకున్నవారు

19-3-2026 నాడు విజయనగరం జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు అందజేసి సత్కారం అందుకున్న శిష్ట కరణంలు

1) శ్రీ కొట్టు బాబురావు
2) శ్రీ అరసాడ శేషగిరి పట్నాయక్
3) శ్రీ పక్కి రవీంద్రనాథ్
4) శ్రీ బెహరా నాగభూషణరావు
5)శ్రీ ఎంపీ గౌరీశ్వరరావు
6) శ్రీ తొనంగి వి గిరి
7) శ్రీ వాండ్రంగి వెంకటేష్
8) శ్రీ ఉరిటి లక్ష్మణరావు
9) శ్రీ బగ్గాము సుధాకర్ పట్నాయక్
10) చి. సదాశివుని జాజిలి
11) చి అరిక తోట సుహాస్,
12) చి అరిక తోట సుహాని
13) శ్రీ ఉరిటి అరుణ్ కుమార్
14) శ్రీమతి బలివాడ లక్ష్మి
15) శ్రీ డబ్బీరు శ్రీనివాస రావు (వాసు)
16) శ్రీ కుప్పిలి శంకర రావు
17) శ్రీ రేగ సురేష్
18) శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వర రావు
19) శ్రీ కుదమ తిరుమల రావు
20) శ్రీ బలివాడ హరిబాబు
21) శ్రీమతి కూరాడ పావని

సన్మాన గ్రహీతలు :

22) శ్రీ సదాశివుని లక్ష్మణరావు,
23) శ్రీ సన్ మూర్తి గారు
24) శ్రీ కల్లేపల్లి వెంకట్రావు
25) శ్రీ సింగుమహంతి మురళి భగవాన్
26) శ్రీ మురహరరావు విశ్వేశ్వరరావు
27) శ్రీ ఎల్ ప్రభాత్ కుమార్
28) శ్రీ మురహరిరావు సింహగిరి పట్నాయక్ గార్లు.
29) శ్రీ అరిగతోట తిరుపతిరావు
30) శ్రీ త్రినాథ ప్రసాద్
31) శ్రీ ఏ టి వరప్రసాద్

- సదాశివుని లక్ష్మణరావు,

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## ఘనంగా జరిగిన శిష్టకరణ సేవారత్న పురస్కార కార్యక్రమం



శిష్టకరణం కుటుంబంలో జన్మించి, శిష్టకరణాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసి..మనందరికీ మార్గదర్శకులుగా నిలిచిన ఎందరో మహానుభావులు మన మధ్యన ఇప్పుడు లేరు. అలాంటి అమరులైన సేవా తత్పరులు కులానికి చేసిన సేవను/సమాజానికి చేసిన సేవను ఎప్పటికీ మనం మరచిపోలేము. వారు చేసిన సేవలకు సేవా రత్న అవార్డులు అందజేయాలని శ్రీ ఎస్ ఎన్ కే మహంతి గారు ఏర్పాటు చేసిన కమిటీ కొన్ని రోజుల క్రితం తీర్మానించింది. ఆ కార్యక్రమంలో భాగంగా 55 మంది సేవా తత్పరులను రాష్ట్ర నలుమూలల నుండి గుర్తించి వారి కుటుంబాలకు ఈ సందేశాన్ని తెలియపరచి, వారి అనుమతితో ఈ 55 మంది సేవా తత్పరుల వివరాలను, ఫోటోలను కమిటీ సేకరించింది. విశాఖపట్నంలోని రామ్ నగర్ ప్రాంతంలో ఉన్న వీఎమ్ఆర్డిఏ ఫంక్షన్ హాల్ లో ఒక ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసి, ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు/సంగీత దర్శకుడు, నటుడు అయినటువంటి శ్రీ ఆర్పి పట్నాయక్ ని ముఖ్య అతిథిగా ఆహ్వానించి వారి చేతులమీదుగా ఈ 55 మంది అమరులైన సేవా తత్పురుల వారసులకు/వారి కుటుంబ సభ్యులకు ఒక జ్ఞాపిక, సన్మాన పత్రం, ఒక పంచాంగం అందజేశారు.

శ్రీ మహంతి గారు, శ్రీమతి అనూష పట్నాయక్, శ్రీమతి అమృత పట్నాయక్ పాల్గొన్న ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా శ్రీ మంత్రి రాజశేఖర్, శ్రీ ఎన్ గజపతి రావు, శ్రీ నాగేశ్వరరావు, శ్రీ అల్లిన రమేష్, శ్రీ పట్నాయకుని రామచంద్ర రావు, శ్రీ ఆరిక తోట చంద్రమౌళి, శ్రీ డబ్బిరు గోపికృష్ణ, శ్రీ మతి రమామణి తదితరులు సేవా తత్పరుల కుటుంబాలకు జ్ఞాపికలు అందజేశారు.

ఈ కార్యక్రమం మొత్తం శ్రీ అమ్మాజమ్మ సూర్య ప్రకాష్ రావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ పేరు మీద శ్రీ ఎస్ ఎన్ కే మహంతి మరియు పురస్కార కమిటీ సారథ్యంలో నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి జిల్లా సంఘాలు అధ్యక్ష కార్యదర్శులు, మండల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, శిష్టకరణం కుల అభిమానులు సుమారు 600 మంది విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. యూట్యూబ్ లో లైవ్ స్ట్రీమింగ్ ద్వారా లక్షలాదిమంది వీక్షించారు.

వీరి ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక ధన్యవాదములు.

సేవా రత్న పురస్కార కమిటీ

https://youtu.be/sJKbef_aVnQ?si=VPRI8Jpd8Ttj-zdL

# సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ

## దంత వైద్యశాల ప్రారంభోత్సవం

21-3-2026 నాడు హైదరాబాద్, చందానగర్ లోని శుభోదయ కాలనీ లో మన శిష్టకరణం డెంటల్ సర్జన్ డా తేజేశ్వరి నందిగాం ఆధ్వర్యంలో స్థాపించిన మురారి డెంటల్ కేర్ అనే పేరుగల దంత వైద్యశాల (డెంటల్ క్లినిక్) ను మన ఆలిండియా శిష్టకరణం సంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు వెంకట కృష్ణారావు మరియు శ్రీమతి డబ్బీరు రమా కృష్ణారావు, అధ్యక్షులు. శిష్టకరణం సంక్షేమ సంఘము హైదరాబాద్ వారి చేతులమీదుగా ప్రారంభించారు. వీరికి అభినందనలు.











# సౌభ్రాతృత్వ పుట – మహారాష్ట్ర

## శిష్టకరణం లేడీస్ వింగ్, నాగ్‌పూర్: మహిళా దినోత్సవం 2026 – సఖ్యత కు ఆరంభం

“మహిళలు మరియు బాలికలందరికీ హక్కులు, న్యాయం, కార్యాచరణ" అనే శక్తివంతమైన ప్రపంచవ్యాప్త ఇతివృత్తం స్ఫూర్తితో జరుపుకున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2026 (మార్చి 8) వేడుక, మన సమాజానికి ఒక మైలురాయిగా నిలిచింది. ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, చైతన్యవంతమైన, అనుసంధానమైన, మరియు సాధికారత కలిగిన మహిళా నెట్‌వర్క్‌కు నాంది పలికింది.

ఈ చిరస్మరణీయమైన కార్యక్రమాన్ని శ్రీమతి శ్వేతా బాబు మరియు శ్రీమతి రమణి పాత్రో ఎంతో ఉత్సాహంతో నడిపించారు. వారి అంకితభావం, ముందుచూపుతో కూడిన ప్రణాళిక, మరియు సజావైన సమన్వయం వల్ల కార్యక్రమంలోని ప్రతి అంశం ఎంతో ఆలోచనాత్మకంగా ఏర్పాటు చేయబడింది. సమయానికి చాలా ముందే చేరుకుని, వారు అల్పాహారాలు ఏర్పాటు చేయడం నుండి సౌకర్యవంతమైన స్థలాన్ని సిద్ధం చేయడం వరకు అన్ని ఏర్పాట్లను ఎంతో శ్రద్ధగా నిర్వహించి, నిజమైన నాయకత్వాన్ని మరియు నిబద్ధతను ప్రదర్శించారు.

షెడ్యూల్ ప్రకారం, నాగ్‌పూర్‌లోని వి.ఆర్. మాల్‌లోని రద్దీగా ఉండే ఫుడ్ కోర్ట్‌లో సాయంత్రం 4:00 గంటలకు ఈ సమావేశం ప్రారంభమైంది. వారాంతం మరియు మహిళా దినోత్సవ వేడుకల కారణంగా ఆ ప్రదేశం సందడిగా, రద్దీగా, పండుగ వాతావరణంతో నిండి ఉన్నప్పటికీ, మన సమాజ సభ్యులు ఎంతో ఉత్సాహంగా మరియు హుందాగా ఒకచోట చేరారు. బలం, ఆత్మవిశ్వాసం మరియు ఐక్యతకు ప్రతీక అయిన ఎరుపు రంగు దుస్తులను అందంగా ధరించి, మహిళలందరూ ఒకేచోట హుందాగా కూర్చున్నారు — ఇది వారి ఐక్యతకు, ఒకరికొకరు తోడుగా ఉన్నామనే భావనకు ఒక శక్తివంతమైన దృశ్యాన్ని సృష్టించింది.

శ్రీమతి లతా కృష్ణ కుమార్ గారు ప్రతి ఒక్కరినీ ఒక ఎర్ర గులాబీతో స్వాగతించడంతో ఈ కార్యక్రమం హృద్యంగా, ఆహ్లాదకరంగా ప్రారంభమైంది — ఇది స్త్రీత్వానికి ప్రశంస, గౌరవం మరియు వేడుకకు చిహ్నం. ఈ చిన్న సంజ్ఞ తక్షణమే ఆత్మీయత మరియు అనుబంధంతో కూడిన వాతావరణాన్ని సృష్టించింది

ఆ తర్వాత నవ్వులు, ఉల్లాసభరితమైన సంభాషణలు మరియు ఆనందకరమైన అనుబంధం వెల్లువెత్తాయి. సభ్యులు ముచ్చట్లు చెప్పుకుంటూ, అనుభవాలను పంచుకుంటూ, సెల్ఫీలు మరియు గ్రూప్ చిత్రాల ద్వారా అందమైన క్షణాలను బంధించడంతో వాతావరణం శక్తి, సానుకూలత మరియు నిజమైన ఆనందంతో నిండిపోయింది. ప్రతి ఒక్కరూ ప్రతి ఫ్రేమ్‌లో భాగం కావాలని కోరుకున్నారు — ఇది ఐక్యత మరియు అందరినీ కలుపుకొనిపోయే స్ఫూర్తిని సంపూర్ణంగా ప్రతిబింబించింది.

ఉత్సాహాన్ని మరింత పెంచుతూ, శ్రీమతి లతా కృష్ణ కుమార్ గారు సరదాగా ఉండే ఆటలను నిర్వహించారు, ఇవి భాగస్వామ్యాన్ని, పరస్పర సంభాషణను మరియు స్నేహపూర్వక పోటీని ప్రోత్సహించాయి. విజేతలకు చిన్న చిన్న బహుమతులు అందజేశారు, ఇది ఈ అనుభవాన్ని మరింత ఆసక్తికరంగా మరియు చిరస్మరణీయంగా మార్చింది.

అదే సమయంలో, శ్రీమతి రమణి పాత్రో సభ్యులందరి సంప్రదింపు వివరాలను సేకరించి, భవిష్యత్ సమాచార మార్పిడి, సమన్వయం మరియు సంఘ నిర్మాణానికి బలమైన పునాది వేయడం ద్వారా ఒక ఆలోచనాత్మకమైన చర్య తీసుకున్నారు. ఈ ప్రయత్నం అందరి కోసం ఒక సుస్థిరమైన మరియు అనుసంధానించబడిన వేదికను సృష్టించాలనే దార్శనికతను ప్రతిబింబిస్తుంది. అల్పాహార ఏర్పాట్లు ఆనందాన్ని మరింత పెంచాయి—ముందుగా ఆర్డర్ చేసిన వెజ్ బర్గర్లు, ఫింగర్ చిప్స్, శీతల పానీయాలు మరియు ఐస్ క్రీములను సజావుగా అందించడంతో, ప్రతిఒక్కరూ ఆహారాన్ని మరియు స్నేహాన్ని ఆస్వాదించగలిగారు. చిరుతిళ్లు తింటూ, నవ్వులు చిందిస్తూ, అర్థవంతమైన సంభాషణలు జరిగాయి—ఆ చర్చలు ఆ క్షణానికే పరిమితం కాకుండా, మరింత బలమైన, ఐక్యమైన భవిష్యత్తును నిర్మించడంపై దృష్టి సారించాయి.

ఏప్రిల్ 2026 నుండి ప్రతినెలా సమావేశాలు నిర్వహించాలని సామూహికంగా నిర్ణయించుకోవడం ఈ సమావేశం యొక్క ఒక ముఖ్యమైన విశేషం మరియు ఫలితం. ఈ నిర్ణయం సంబంధాలను పెంపొందించుకోవడానికి, ఆలోచనలను పంచుకోవడానికి, ఒకరికొకరు మద్దతు ఇచ్చుకోవడానికి మరియు రోజువారీ పనులకు అతీతంగా ఒక సానుకూల వాతావరణాన్ని సృష్టించడానికి ఉన్న ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో ఉల్లాసభరితమైన గ్రూప్ ఫోటోలు, పంచుకున్న నవ్వులు మరియు ప్రగాఢమైన సంతృప్తి భావనతో ఈ కార్యక్రమం ముగిసింది. ఒక సాధారణ సమావేశంగా ప్రారంభమైనది ఐక్యత, సహకారం మరియు సాధికారత యొక్క శక్తివంతమైన వ్యక్తీకరణగా రూపాంతరం చెందింది.

శ్రీమతి శ్వేతా బాబు మరియు శ్రీమతి రమణి పాత్రోల అవిశ్రాంత కృషి, సునిశితమైన ప్రణాళిక మరియు చివరి నిమిషంలో చేసిన సమన్వయంతో సాధ్యమైన మన సమాజంలో మొట్టమొదటి మహిళా దినోత్సవ వేడుక ఒక మైలురాయిగా నిలుస్తుంది. వారి నాయకత్వం ఈ ఆశయానికి నిజంగా జీవం పోసింది. సభ్యులందరి ఉత్సాహభరితమైన భాగస్వామ్యానికి, సానుకూల శక్తికి మరియు హృదయపూర్వక మద్దతుకు మా హృదయపూర్వక అభినందనలు.

ఇది కేవలం ఒకసారి జరిగే కార్యక్రమం కాదు—ఇది ఒక ప్రయాణానికి నాంది. బలమైన బంధాలు, ఉమ్మడి అభివృద్ధి మరియు సామూహిక సాధికారత వైపు సాగే ప్రయాణం.

కలిసి మనం వేడుక చేసుకున్నాం. కలిసి మనం అనుసంధానమయ్యాం. మరియు కలిసి, మునుపెన్నడూ లేనంత బలంగా ముందుకు సాగుదాం.

*- శిష్టకరణం లేడీస్ వింగ్, నాగ్‌పూర్*









# సౌభ్రాతృత్వ పుట – మహారాష్ట్ర

## ముంబైలో ఉగాది వేడుకలు

డా. బలివాడ సుజాత w/o శ్రీ B.V. రావు (లేఖ ఉద్యోగ రత్న అవార్డు గ్రహీత) తెలుగు సమైక్యతా సంస్థ, థానే, ముంబై వారిచే ఉగాది వేడుకల్లో మంచి పాటలతో పాల్గొన్నారు.







## నాగ్‌పూర్‌లోని VR Mallలో మహిళా దినోత్సవ శిష్టకరణం వేడుకలు



# సౌభ్రాతృత్వ పుట – ఛత్తీస్గఢ్

## శ్రీమతి జగదీశ్వరి కు కావ్య శక్తి అవార్డు

2026 మార్చి 21న ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా, రాయ్‌పూర్‌కు చెందిన 'సుభారంభ ఫౌండేషన్' వారు శ్రీమతి జగదీశ్వరి పట్నాయక్‌కు ఆమె విశిష్ట కవితా రచనలకై "కావ్య శక్తి సమ్మాన్"తో సత్కరించారు.







शुभारंभ फाउंडेशन (रायपुर, छ.ग.)
काव्य गोष्ठी एवं महिला सम्मान समारोह
सम्मान पत्र
यह सम्मान पत्र
श्री/श्रीमती जगदेश्वरी पटनायक
को विश्व कविता दिवस 21 मार्च 2026 के पावन अवसर पर साहित्य क्षेत्र में आपके अमूल्य योगदान एवं उत्कृष्ट काव्य रचनाओं के लिए शुभारंभ फाउंडेशन की ओर से "काव्य शक्ति सम्मान" प्रदान किया जाता है।
हम आपके उज्ज्वल एवं समृद्ध साहित्यिक भविष्य की हार्दिक कामना करते हैं।
प्रमाणित
डॉ सीमा कटेकर, अध्यक्ष | डॉ अरुणा यादव, सचिव | डॉ लक्ष्मी नारायण लाहोटी, कोषाध्यक्ष




## కిరీటధారణ

ఛత్తీస్‌గఢ్ ఘంటశాల, దివంగత శ్రీ ఆర్.జి. రావు గారి అంకితం చేయబడిన ఒక కార్యక్రమంలో, సంస్కృతి టీమ్ చేత కిరీటధారణ చేయబడిన మహిళలలో శ్రీమతి ఆర్తి పట్నాయక్ కూడా ఒకరు.



# సౌభ్రాతృత్వ పుట – కలం స్నేహితులు


## చిత్ర కవితలు – మార్చి 2026




గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. జనవరి -2026 నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*

*అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక*










## సాహితీ సేవలో శిష్టకరణాలు

1) జాతీయ తెలుగు సారస్వత పరిషత్ వారు శ్రీరామనవమి శుభ సందర్భంగా 25-3-2026 బుధవారం నాడు నిర్వహించిన అంతర్జాల జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొన్న సదవకాశం లభించింది. తమ సాహితీ ప్రతిభతో అందరిని అలరించిన కవులకు




వారిచ్చిన అపూర్వ ప్రశంసాపూర్వక జ్ఞాపికా పత్రం. సారస్వత పరిషత్ సారథి శ్రీ కేశిరాజు రామ్ ప్రసాద్ కి, వారి నిర్వాహక బృందానికి ధన్యవాదాలు. తెలుగు భాషా సాహిత్య సమున్నత పురోభివృద్ధికి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని అభిలషిస్తూ - శరత్కవి హైదరాబాద్

2) పరాభవ ఉగాది కవి సమ్మేళనం 19-3-26 విశాఖపట్నంలో శ్రీ సత్యసాయి మందిరంలో కవితాగానం చేస్తున్న శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ రావు



https://youtu.be/DH9_ZSby1Rg

ఈ లింక్ పై క్లిక్ చేసి వినవచ్చు

3) పాలఖండ్యాం ఎంపియుపి పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పనిచేస్తున్న కుదమ తిరుమలరావును నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. విజయనగరం జిల్లా అధ్యక్షురాలు చివుకుల శ్రీలక్ష్మి నేతృత్వంలో రూపొందిన ఈ ఉత్తరాంధ్ర మహిళా సదస్సులో తిరుమలరావు పాల్గొని సన్మానం పొందారు. కవి సమ్మేళనంలో పాల్గొనిన మహిళలకు కీర్తి పురస్కారాలు, బాలికలకు ప్రోత్సాహక బహుమతులతో సత్కరించిన అనంతరం తిరుమలరావును శాలువా, జ్ఞాపిక, గ్రంథాలు, ప్రశంసాపత్రాలతో కవులకు కూడా సౌజన్యమూర్తులుగా కొనియాడుతూ ఘనంగా సన్మానించారు.



4) విజయనగరం జిల్లా కేంద్రంలో గల క్షత్రియ పరిషత్ కల్యాణ మండపంలో జరిగిన నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ఉత్తరాంధ్ర మహిళా వేదికపై, రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ఎన్.ఆర్.ఐ. సాధికారిక మరియు సంబంధాలు శాఖల మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ 'ఉపాధ్యాయ స్ఫూర్తి' సంకలనం ఆవిష్కరణ చేసారు. బొబ్బిలి రచనా సమాఖ్య ఆధ్వర్యంలో అధ్యక్షులు మింది విజయ మోహనరావు నేతృత్వంలో రూపొందిన ఈ ఎనిమిదో సంకలన లో, జాతీయ స్థాయిలో ఎంపికైన డెబ్బది ఐదు మంది స్ఫూర్తి గాథలను పుస్తక రూపంలో తీసుకురాగా, దాదాపు పాతికేళ్ళ క్రితం తిరుమలరావు చలివేంద్రి పాఠశాలలో పనిచేస్తున్నప్పుడు రాళ్ళ కుప్పలపై ఆటలాడుతూ గడిపే బాలుణ్ణి ఏ విధంగా పాఠశాలకు రప్పించి ప్రయోజకునిగా తీర్చిదిద్దారో వివరించే స్ఫూర్తి గాథను ఈ సంకలనంలో ఎంపిక చేసి ప్రచురించారు. విజయనగరం నియోజకవర్గం శాసన సభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతి రాజు, పద్మభూషణ్, డా.యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేదిక




వివహ వేదిక లేఖ తరవు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | చిన్మయి |
| ఇంటిపేరు | డబ్బీరు |
| తండ్రి పేరు | డి చంద్ర శేఖర్ |
| గోత్రం | కమ్మ |
| పుట్టిన తేది | 13-Oct-2000 |
| నక్షత్రం | రేవతి |
| ఎత్తు | 5' 6" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి టిసిఎస్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | అనుష రావు |
| ఇంటిపేరు | భాసురి |
| తండ్రి పేరు | బి. శైచంద్ర కృష్ణ రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 7-Mar-2003 |
| నక్షత్రం | అశ్విని |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | సెకండరీ [సిల్] వద్ద సీనియర్ పాస్టర్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BBM / BBA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | సాయి శ్వేత |
| ఇంటిపేరు | పాల్తేరు |
| తండ్రి పేరు | శశి భూషణ్ రావు |
| గోత్రం | భరద్వాజ్ |
| పుట్టిన తేది | 26-Feb-2001 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | |
| ప్రాధాన్యత | |



| | |
|---|---|
| పేరు | రాహుల్ కుమార్ పట్నాయక్ |
| ఇంటిపేరు | ఉరిటి |
| తండ్రి పేరు | |
| గోత్రం | |
| పుట్టిన తేది | 27-Feb-1998 |
| నక్షత్రం | శతబిష |
| ఎత్తు | 5' |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి డెలాయిట్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | హరిచంద్ర పట్నాయక్ |
| ఇంటిపేరు | కుప్పిలి |
| తండ్రి పేరు | సత్య విజయ్ పట్నాయక్ |
| గోత్రం | ఉలికేశ్వర |
| పుట్టిన తేది | 25-Nov-1992 |
| నక్షత్రం | రేవతి |
| ఎత్తు | 5' 8" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి యాక్సెంచర్ |
| పనిచేసే స్థలం | సింగపూర్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | రాజమహంతి యోగానంద్ |
| ఇంటిపేరు | రాజమహంతి |
| తండ్రి పేరు | లింగరాజు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 19-Dec-2000 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి వైజాగ్ స్టీల్ ప్లాంట్ |
| పనిచేసే స్థలం | విశాఖపట్నం |
| విద్యార్హత | DIPLOMA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | పట్నాయకుని భరత్ |
| ఇంటిపేరు | పట్నాయకుని |
| తండ్రి పేరు | వెంకట కుమార్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 4-Sep-1995 |
| నక్షత్రం | మూలా |
| ఎత్తు | 6 |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ఐటిసి లిమిటెడ్ |
| పనిచేసే స్థలం | భద్రాచలం |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | వరుణ్ రాజ్ |
| ఇంటిపేరు | డబ్బీరు |
| తండ్రి పేరు | చంద్ర శేఖర్ |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 11-Aug-1995 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ఆర్‌పిఎ డెవలపర్లు |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# మన యూట్యూబర్లు

## కొత్త స్టూడియో ను ప్రారంభించిన యూనీక్రాఫ్ట్స్ ఇంటీరియర్స్ -నాణ్యత మరియు ఆవిష్కరణ

**Uniqrqfts ఇంటీరియర్స్ మూసాపేట్, హైదరాబాద్ -11-5-199, సర్వే నెం 297&298, భవానీ నగర్, మూసాపేట్ విలేజ్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ 500018లో స్టూడియోను ప్రారంభించింది.**
**మెట్రో పిల్లర్ నెం-897 కి ఎదురుగా**
**షోరూమ్ ఫోటోలు ఇక్కడ ఇవ్వబడ్డాయి.**
**ఐడీఏ-జీడిమెట్లలో ఫ్యాక్టరీ**

యూనిక్రాఫ్ట్స్ ఇంటీరియర్స్ అనేది హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక ప్రముఖ ఇంటీరియర్ డిజైన్ మరియు తయారీ సంస్థ. ఇది ఆధునిక గృహాలు మరియు వాణిజ్య ప్రదేశాల కోసం అధిక నాణ్యత గల, అనుకూలీకరించిన ఇంటీరియర్ పరిష్కారాలను అందించడంలో ప్రసిద్ధి చెందింది. డిజైన్ ఆవిష్కరణ, కార్యాచరణ మరియు ప్రీమియం ఫినిషింగ్‌లపై గట్టి దృష్టి సారించి, ఈ సంస్థ మాడ్యులర్ ఇంటీరియర్స్ రంగంలో ఒక విశ్వసనీయమైన పేరుగా స్థిరపడింది.

ఈ సంస్థను టెక్నోక్రాట్ అయిన శ్రీ కురద నారాయణ మూర్తి (బి.టెక్, ఎం.బి.ఎ) మరియు బగ్గం రూపా ప్రియాంక (బి.టెక్) కలిసి స్థాపించారు. సాఫ్ట్‌వేర్, అధునాతన యంత్రాలు మరియు ఇంటీరియర్ డిజైన్‌లో బలమైన నేపథ్యాలు కలిగిన ఈ వ్యవస్థాపకులు, సాంకేతిక నైపుణ్యం మరియు సృజనాత్మక దృష్టి యొక్క విశిష్టమైన కలయికను అందిస్తున్నారు. వారి బహుళ-విషయ పరిజ్ఞానం, స్మార్ట్ డిజైన్ భావనలను కచ్చితత్వంతో కూడిన తయారీ ప్రక్రియలతో అనుసంధానించడానికి యూనిక్రాఫ్ట్స్ ఇంటీరియర్స్‌కు వీలు కల్పిస్తుంది.
రోజువారీ ప్రదేశాలను సుందరమైన మరియు ఆచరణాత్మక వాతావరణాలుగా మార్చాలనే దార్శనికతతో స్థాపించబడిన యూనిక్రాఫ్ట్స్, మాడ్యులర్ కిచెన్‌లు, వార్డ్‌రోబ్‌లు, టీవీ యూనిట్లు, క్రాకరీ యూనిట్లు మరియు పూర్తి టర్న్‌కీ ఇంటీరియర్ ప్రాజెక్టులలో ప్రత్యేకతను కలిగి ఉంది. జీడిమెట్లలోని వారి అత్యాధునిక తయారీ కేంద్రం, అధునాతన ఇటాలియన్ యంత్రాలతో కూడి ఉంది. ఇది ప్రతి ఉత్పత్తిలో కచ్చితత్వం, మన్నిక మరియు ఉన్నతమైన ఫినిషింగ్‌ను నిర్ధారిస్తుంది.

